ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఏపీ నాటి సుగ్రంథాలు..?

ఆదరణ కోల్పోతున్న గ్రంథాలయాలు

- నాడు జాతీయోద్యమంలో సమరశంఖం
- నేడు ఆదరణ లేక అవస్థలమయం
- బెజవాడ వేదికగా పునర్వికాస కార్యాచరణ
- ఎంబీ భవన్‌లో నేడు ప్రత్యేక సదస్సులు

పునాది గట్టిగా ఉండాలి. అది భవనానికైనా.. వ్యక్తి ఎదుగుదలకైనా.. సమాజ పురోగతికైనా.. సరిగ్గా వందేళ్ల కిందట స్వాతంత్ర్యోద్యమ సమయంలో గ్రంథాలయోద్యమ పునాది అలాగే పడింది. అది ఎంత బలమైనదంటే.. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా చెక్కు చెదరనేలేదు. స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరి పోయడంతో పాటు జాతి సఖ్యత, సంస్కారం, సామాజిక స్పృహ, సాంఘిక చైతన్యానికి గ్రంథాలయాలు జ్ఞాన దీపికలై వెలిగాయి. జాతి ఔన్నత్యానికి, ఉన్నతికి కొలమానంగా నిలిచాయి. నాడు అంతటి విజ్ఞాన సుగంధాలను వీచిన గ్రంథాలయాల పరిస్థితి నేడు ఎలా ఉందంటే.. ప్రశ్నలు తప్ప సమాధానాలు రావు. నాడు గ్రంథాలయాలు జాతీయోద్యమాన్ని పూరిస్తే.. నేడు గ్రంథాలయాల వికాసానికి ఉద్యమం సారించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి మారడానికి రాష్ట్ర గ్రంథాలయ శాఖ కమిటీ నడుంబిగించింది. గ్రంథాలయాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు పుస్తకపఠనం, ప్రయోజనాలను వివరించి, గ్రంథాలయ పునర్వికాస ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. బెజవాడ వేదికగా ఆదివారం గ్రంథాలయ పునర్వికాస వేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సులు నిర్వహించనుంది.



- కథనం 8లో



లక్ష సౌర గృహాలే లక్ష్యం

మూడేళ్లలో పూర్తిచేసేలా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం అడుగులు

- ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు 79,871
- సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేసే 10,470 మంది వెండర్ల నియామకం
- మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో ముందుకు

6లో

సత్కార్యం

అమరావతి రైతులకు ప్రధాని చేతులమీదుగా సత్కారం

పునర్నిర్మాణ శంకుస్థాపన సభలో చేయాలని నిర్ణయం

- మొత్తం 30 మంది రైతుల ప్రాథమిక ఎంపిక
- ఇంకా మార్పులు చేర్పులు చేసే అవకాశం
- ఆనందం వ్యక్తం చేస్తున్న అమరావతి రైతులు

తుది దశకు చేరిన సభా ఏర్పాట్లు



గ్యాలరీల తుదిదశ పనుల్లో నిమగ్నమైన కార్మికులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : రాజధానికి భూములను త్యాగం చేసిన రైతులను ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా సన్మానించాలని ప్రభుత్వం భావిస్తోంది. అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం నిమిత్తం వచ్చేనెల 2వ తేదీన ప్రధాని రానుండగా, భూములిచ్చిన రైతుల్లో 30 మందిని ఎంపిక చేసి సన్మానం చేయించాలనే ఆలోచన చేస్తున్నారు. ప్రాథమికంగా రైతులను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇలా ఎంపికైన వారిలో వెంకటపాలెం నుంచి బి.నరసింహారావు, ఎర్రబాలెం నుంచి ఆకుల ఉమామహేశ్వరరావు, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణాయపాలెం నుంచి కిరణ్, మందడం నుంచి శ్రీనివాసరావు, బుజ్జి, బెజవాడ రమేశ్, వెలగపూడి నుంచి గద్దె భాను, కారుమంచి నరేంద్ర, ఉద్దండరాయునిపాలెం నుంచి చలపతిరావు, లింగాయపాలెం నుంచి అనుమోలు గణేశ్, రాయపూడి నుంచి సాహెబ్ జాన్, దొండపాడు నుంచి గిరిజ, వరప్రసాద్, కొమ్మినేని శివయ్య, తుళ్లూరు నుంచి గోవిందమ్మ, కోటా అప్పారావు, బెంగళూరు సాంబశివరావు, అనంతవరం నుంచి బండి దుర్గ, నెక్కల్లు నుంచి చిన్ని, రాయపూడి నుంచి చిలకా బసవయ్య, ఉద్దండరాయునిపాలెం నుంచి పులి చిన్నా, గుజ్జర్లపూడి అనిత, పువ్వాడ సుధాకర్, వెంకటపాలెం నుంచి లంక శైలజతో పాటు మిగతా 6లో..

జిల్లాలో ఓ రెవెన్యూ డివిజన్ అధికారిణి పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ల్యాండ్ కన్వర్షన్, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఇతరత్రా భూ వివాదాల పరిష్కారాలకు సంబంధించి ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించి నగదు వసూళ్లకు పాల్పడుతుండటమే ఇందుకు కారణం. మంత్రులు, శాసనసభ్యుల ఆదేశాలను సైతం ఖాతరు చేయకుండా తనదైనశైలిలో పరిపాలనా వ్యవహారాలు నడుపుతూ, ముడుపుల మూటలు కావాలని ఒత్తిడి చేస్తుండటంపై బాధితులు లబోదిబోమంటున్నారు. పనితీరు మార్చుకోవాలని జిల్లా అధికారులు హెచ్చరిస్తున్నా.. ఈమెలో మార్పు రాకపోవడంతో పరిస్థితులు ఫిర్యాదుల వరకూ వెళ్లాయి.

రెవెన్యూ మేడమ్

డివిజన్ కార్యాలయంలో ఓ అధికారిణి వసూళ్లపర్వం

ప్రతి పనికీ ఓ రేటు నిర్ణయించి బాహాటంగానే డిమాండ్

- బేరాలు ఇంటి వద్ద.. వసూలు బాధ్యతలు సిబ్బందికి..
- ల్యాండ్ కన్వర్షన్‌లో రైతుల నుంచి భారీగా డిమాండ్
- ధ్రువీకరణ పత్రాల జారీలోనూ చేతివాటం
- అధికారిణి తీరుతో విసిగిపోతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- పైస్థాయి అధికారులు హెచ్చరించినా మార్పులేదు..!



ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : సార్వత్రిక ఎన్నికలు పూర్తయిన తరువాత రెవెన్యూ డివిజన్ అధికారిగా నేరుగా నియామకం పొందిన ఓ అధికారిణి తనదైనశైలిలో డివిజన్ కార్యాలయంలో కోటరీని ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ పనిచేసే ఇద్దరు డెప్యూటీ తహసీల్దార్ హోదా ఉన్న ఉద్యోగులకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఇందులో ఒక ఉద్యోగి వద్దకు ఫైలు వెళ్లాక కథ మొదలవుతుంది. ఫైలుకు మోక్షం లభించాలంటే ఇంతమొత్తంలో ఇవ్వాలని ఆ ఉద్యోగి బేరాలు పెడతాడు. అంతా తాము సూచించిన విధంగా ఉంటే అ అధికారిణి ఫైలుపై సంతకం చేసేందుకు ఓకే.. అనేస్తారు. ఇటీవల కాలంలో డివిజన్ పరిధిలోని జాతీయ రహదారుల వెంబడి ఉన్న భూములతో పాటు ఇతర భూములను ల్యాండ్ కన్వర్షన్ చేసేందుకు పలు అర్జీలు వచ్చాయి. ఆయా మండలాల నుంచి తహసీల్దార్లు ఈ భూములకు సంబంధించి పంపిన నివేదికలను, క్షేత్రస్థాయిలో భూములను డివిజన్‌స్థాయి అధికారి స్వయంగా పరిశీలించి నిబంధనల ప్రకారం ఉంటే అనుమతులివ్వాలి. అయితే, ల్యాండ్ కన్వర్షన్ కోసం రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, చిన్నపాటి పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చినవారు తమ పరిధిలోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉన్న భూమి విలువలో ఐదుశాతం నగదును ప్రభుత్వానికి చెల్లించాలి. అక్కడ ఇచ్చిన పత్రాలు రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వచ్చిన వెంటనే రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎంతమేర నగదు కట్టారో, అంతే మొత్తంలో తమకు ఇవ్వాలని ఘంటాపథంగా చెప్పేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లోనూ అడుగుతున్నారని, డివిజన్‌స్థాయి కార్యాలయంలో అంత పెద్దమొత్తంలో ఇవ్వలేమని అర్జీదారులు వేడుకుంటుంటే, మండలస్థాయిలో ఇచ్చే మామూళ్ల సంగతి తమకెందుకని ముఖం మీదే చెప్పేస్తున్నారు. అడిగినంత మొత్తం సమర్పించని ఫైళ్లు పెండింగ్‌లో ఉంచాలని లేదా అనుమతులు ఇవ్వకుండా తొక్కిపెట్టాలని సదరు అధికారిణి మౌఖిక ఆదేశాలు జారీ చేస్తున్నారు. చేసేదిలేక ఈ అధికారిణికి సీసీగా పనిచేస్తున్న ఉద్యోగి వద్దకు రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెళ్లి ఎంతో కొంత తగ్గించుకోమని బతిమాలుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏకంగా అధికారిణి ఇంటి మిగతా 6లో..

ఓ మంత్రి హెచ్చరిస్తే.. మరో మంత్రి వద్దకు వెళ్లి ఫిర్యాదు

రెవెన్యూ డివిజన్ అధికారిణి వసూళ్లపర్వం పతాకస్థాయికి చేరడంతో కొందరు అధికార పార్టీ నాయకులు ఓ మంత్రి వద్దకు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకున్నారు. కొంతకాలం ఓపికపట్టిన మంత్రి ఈ అధికారిణి తీరు మారకపోవడంతో తన కార్యాలయానికి పిలిపించి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. దీంతో ఈ అధికారిణి పొరుగున ఉన్న జిల్లాలోని మంత్రి వద్దకు వెళ్లి.. తనను ఇబ్బందులు పెడుతున్నారని, తనకు అండగా ఉండాలని చెప్పి వచ్చారు. ఈ విషయం బయటకు పొక్కడంతో ఈ అంశం రాజకీయంగానూ దుమారం రేపుతోంది. ప్రజాపయోగ అవసరాల కోసం ప్రభుత్వం సేకరించిన భూములకు సంబంధించి రైతులకు పరిహారం విడుదలచేసే అంశంలోనూ ఈ అధికారిణి సాచివేత ధోరణి వ్యవహరిస్తుండటంపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మత్స్యకారుల భృతి చెక్కును అందజేస్తున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కలెక్టర్ బాలాజీ తదితరులు



మత్స్యకారుల భృతి విడుదల

13,077 మందికి రూ.26 కోట్లు మంజూరు

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : 'మత్స్యకారుల సేవలో..' పథకంలో భాగంగా సముద్రంలో చేపలవేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందించే భృతిని శనివారం విడుదల చేశారు. జిల్లాలో 13,077 మంది మత్స్యకారులకు రూ.26కోట్ల15లక్షలు మంజూరు చేశారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కలెక్టర్ బాలాజీ ఈ చెక్కును విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపలవేట నిషేధ సమయంలో గతంలో రూ.10 వేలు ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ భృతిని రూ.20 వేలకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, మాజీ జడ్పీటీసీ లంకే నారాయణప్రసాద్, మత్స్యశాఖ అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

విచారణాధికారినే మార్చేశారు..!

- కొంగర మల్లయ్యగట్టు అక్రమ తవ్వకాల్లో నిజాలు బయటపడతాయనే..
- ఫలించిన సిండికేట్ త్రయం పెద్దల లాబీయింగ్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : అక్రమ వ్యవహారాలు నిగ్గు తేలతాయన్న భయంతో ఓ సిండికేట్ త్రయం ఏకమై విచారణాధికారినే సాగనంపారు. జగ్గయ్యపేటలోని కొంగర మల్లయ్యగట్టులో నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై 'ఆంధ్రజ్యోతి' సమగ్ర వివరాలతో కథనాన్ని ప్రచురించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా తవ్వేసి మళ్లీ ఇప్పుడు కలిసికట్టుగా దోపిడీకి పాల్పడుతున్న వైనాన్ని ఎత్తిచూపింది. అధికార, ప్రతిపక్ష నాయకులే సిండికేట్‌గా మారి ఈ దోపిడీకి తెరతీశారు. ఆంధ్రజ్యోతి కథనం నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ విచారణకు ఆదేశించారు. ప్రాథమిక విచారణ వెలుగుచూసిన అంశాలతో సమగ్ర మిగతా 6లో..

అక్కడెక్కడే..!

డ్రెయిన్లలో కిక్కిస, గుర్రపుడెక్క తొలగింపు పనులు నామమాత్రమే..

- పైపై పనులతో సరిపెట్టిన కాంట్రాక్టర్లు
- ఒకవైపు మాత్రమే తొలగించి మమ..
- తూతూమంత్రపు పనులతో అవస్థలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించని డ్రెయినేజీ అధికారులు
- బిల్లుల మంజూరుకు మాత్రం సిద్ధం

పంటల సీజన్ ప్రారంభం కాక మునుపే నీటి ప్రవాహానికి అడ్డుగా డ్రెయిన్లలో పేరుకుపోయిన కిక్కిస, గుర్రపుడెక్కలను తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయం నీరుగారిపోయింది. గత ఏడాది డిసెంబరు, ఈ ఏడాది ఆరంభంలో డ్రెయిన్లలో కిక్కిస, గుర్రపుడెక్క తొలగింపునకు టెండర్లు పిలిచి రూ.లక్షల్లో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఆ పనులు పూర్తి చేయకుండానే బిల్లులకు సిద్ధమైపోయారు. డ్రెయినేజీ అధికారులు కూడా వంత పాడుతుండటంతో పనులు పూర్తయ్యే పరిస్థితి కనిపించట్లేదు.

- గుడివాడ, ఆంధ్రజ్యోతి





ఆత్కూరు డ్రెయిన్‌లో మధ్యలో పేరుకున్న కిక్కిస (ఇన్‌సెట్‌లో) భూమికోడు డ్రెయిన్‌లో తొలగించని గుర్రపు డెక్క

ఆత్కూరు డ్రెయిన్‌లో ఎక్కడి పనులక్కడే..

ఆత్కూరు యూటీ మీడియం డ్రెయిన్‌లో సుమారు నాలుగు కిలోమీటర్ల మేర పేరుకుపోయిన కిక్కిసను తొలగించేందుకు టెండర్లు పిలవగా, కాంట్రాక్టర్ రూ.15.59 లక్షలకు దక్కించుకున్నాడు. పనులు ప్రారంభించి డ్రెయిన్ లోపల రెండు పక్కలా కిక్కిసను తొలగించి చేతులు దులుపుకొన్నారు. మధ్యలో కిక్కిసను తొలగించకుండా వదిలేశారు. డ్రెయినేజీ అధికారులు సైతం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే బిల్లులు ఇచ్చేశారు.

కుదరవల్లి డ్రెయిన్ల దుస్థితి

నందివాడ మండలంలోని కుదరవల్లి-బుడమేరు ఎగువ, పాతరామాపురం-కుదరవల్లి మధ్యస్థ, కుదరవల్లి-ఇలపర్రు మైనర్ డ్రెయిన్, భూమికోడు డ్రెయిన్లలో పేరుకుపోయిన కిక్కిస తొలగింపునకు ఒకే కాంట్రాక్టు కింద రూ.13.14 లక్షలకు టెండర్లు పిలిచారు. దాదాపు 38 శాతం తక్కువకు కాంట్రాక్టర్ మిగతా 6లో..

దారుణంగా అరిపిరాల-రామాపురం భూమికోడు డ్రెయిన్

నందివాడ మండలంలో అరిపిరాల నుంచి రామాపురం వరకు సమారు 3.6 కిలోమీటర్ల మేర ఉండే భూమికోడు డ్రెయిన్ చుట్టూ ఆక్రమణలుండటంతో అధికారుల పర్యవేక్షణ ఉండదనే ధీమాతో ఓవైపు మాత్రమే కిక్కిసను తొలగించి చేతులు దులుపుకొన్నారు. ఎక్కడి పనులక్కడే ఉన్నా అధికారులు మాత్రం బిల్లుల చెల్లింపునకు సిద్ధపడ్డారు.

పశు సంరక్షణకు రెజివెట్ యాప్

- పాడి రైతుకు డిజిటల్ సహకారం
- కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని
- కామధేనులో యాప్ ఆవిష్కరణ

6లో

చేపల చెరువులకే తాగునీరు

- మోటార్లతో ఇష్టానుసారంగా నీటి మళ్లింపు
- మంచినీటి చెరువులకు అందని నీరు
- నందివాడ మండలంలో దారుణం

8లో

కలుషిత నీటితో కలకలం

- తూములు పెట్టి మరీ పంటకాల్వల్లోకి మురుగునీరు
- కలుషితంగా మోటూరు పంటకాల్వ నీరు

8లో

సిబ్బంది కృషి, ప్రజల నమ్మకంతో అవార్డులు

- ఆప్కాబ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎన్.వెంకటరత్నం
- ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు 4 అవార్డులు



అవార్డు అందుకుంటున్న జనరల్ మేనేజర్ ఎన్.వెంకటరత్నం

విజయవాడ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సిబ్బంది కృషి, ప్రజల నమ్మకమే ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు అవార్డులు రావడానికి కారణమని సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఎన్.వెంటరత్నం తెలిపారు. శుక్రవారం చెన్నైలో జరిగిన అటల్ పెన్షన్ యోజన ఫెసిలిటేషన్ ప్రోగ్రామ్, స్ట్రాటజీ రివ్యూ మీటింగ్‌లో ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్(ఏపీసీవోబీ)కు నాలుగు అవార్డులు(గోల్డ్ కప్, ఎక్జాంప్లరీ చాంపియన్స్ కప్, చాంపియన్స్ మెడల్, ఎక్జాంప్లరీ అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్) రావడం ఆనందంగా ఉందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. సంస్థ దూరదృష్టి, రాష్ట్రంలో తమ సంస్థకు చెందిన అన్ని శాఖల సిబ్బంది సమష్టి కృషి, కస్టమర్ల మద్దతుతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. లావాదేవీలతో కస్టమర్ల నమ్మకాన్ని పొందడంతో పాటు బ్యాంక్ అంచెంచలుగా ఎదిగిన తీరు, అటల్ పెన్షన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సంస్థ తీసుకున్న నిర్ణయాలే సంస్థకు అవార్డులు రావడానికి కారణమని తెలిపారు.

ఉగ్రదాడి పిరికిపంద చర్య

- ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు
- నగరంలో శాంతి, సంఘీభావ ర్యాలీ



ప్రెస్‌క్లబ్ నుంచి ర్యాలీగా వెళ్తున్న జర్నలిస్టులు

గాంధీనగర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసిన దాడిని పిరికిపంద చర్యగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ.సుబ్బారావు అభివర్ణించారు. ఇది అత్యంత దురదృష్ట కరమన్నారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ స్థానిక ప్రెస్‌క్లబ్ నుంచి ధర్నాచౌక్ వరకు శాంతి, సంఘీభావ ర్యాలీ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో శాంతి ర్యాలీలు చేపడుతున్నామన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలతో నియంత్రణ రేఖ (ఎల్వోసీ) వెంబడి ఉద్రిక్త వాతావరణం నెలకొందన్నారు. ఇది భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో శాంతి పరిరక్షణకు ప్రపంచ దేశాలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచల జయరాజ్, విజయవాడ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, దారం వెంకటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, ఐజేయూ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మను సన్నిధిలో సీపీ దంపతులు



ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో కనకదుర్గమ్మను ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు దంపతులు శనివారం దర్శించుకున్నారు. తొలుత ఆలయ అధికారులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ ఏఈవో చంద్రశేఖర్, ఆలయ స్థానాచార్యులు శివప్రసాదశర్మ వారికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

దెయ్యాలు వేదాలు వల్లించినట్టుంది

- కేశినేని నాని వ్యాఖ్యలపై శావల దేవదత్

తిరువూరు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో ఓడిపోయిన కేశినేని శ్రీనివాస్(నాని) చేస్తున్న వ్యాఖ్యలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఏపీ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ విమర్శించారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎంపీగా కేశినేని శివనాథ్(చిన్ని) చేస్తున్న అభివృద్ధి పనులు చూసి తట్టుకోలేక నాని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉచిత ఇసుక విధానం తీసుకురావడంతో భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా పని దొరికి సంతోషంగా ఉన్నారని వివరించారు.

నాడు వైసీపీ ఇసుక దోపిడీలో వాటాలు

- 'బిల్డింగ్ వర్కర్స్' అడ్వయిజరీ కమిటీ చైర్మన్ రఘురామరాజు

వన్‌టౌన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): జగన్ హయాంలో జరిగిన ఇసుక దోపిడీలో వాటాలు తీసుకోవటం వల్లే మాజీ ఎంపీ కేశినేని నాని గళం మూగబోయిందని ఏపీ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు అన్నారు. శనివారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మాట్లాడారు. జగన్ పాలనలో ఒక మాఫియాగా ఏర్పడి ఇసుకను దోచుకున్నారన్నారు. 2019 నుంచి 2024 వరకు నాని ఎంపీగా ఉన్న సమయంలో ఇసుక అందుబాటులో లేకపోవటంతో పనులు లేక 64 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. జగన్ దగ్గర ఎంత కమీషన్ పుచ్చుకున్నారో చెప్పాలన్నారు.

కేశినేని నానిపై చర్యలు తీసుకోండి

- నున్న పోలీస్ స్టేషన్‌లో టీఎన్‌టీయూసీ నేతల ఫిర్యాదు



పాయకాపురం, ఏప్రిల్ 26 (ఆంధ్ర జ్యోతి): రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్న ఎన్ఆర్ఐలపై సోషల్ మీడియా వేదికగా అసత్య ఆరోపణలు చేస్తూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్న మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని)పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీఎన్‌టీయూసీ నేతలు శనివారం నున్న రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎక్స్ వేదికగా తెలుగుదేశం పార్టీ విజయవాడ ఎంపీ కార్యాలయాన్ని కరుడుగట్టిన తీవ్రవాది చార్లెస్ శోభరాజ్ కార్యాలయంగా చూపించడాన్ని నేతలు తప్పుబట్టారు. రాష్ట్రాభివృద్ధిని ఓర్చుకోలేని నానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సీఐ కృష్ణమోహన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో నేతలు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో పరుచూరి ప్రసాద్, చరణ్‌సాయి యాదవ్, ఆకుల సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

లక్ష సౌర గృహాలే లక్ష్యం!



లక్ష సౌర గృహాలే లక్ష్యంగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. 2026-27 నాటికి ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలని నిర్దేశించుకుంది. కిందటి ఆర్థిక సంవత్సరం 2024 - 25లో జిల్లాలో 20 వేల సౌర గృహ యూనిట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నప్పటికీ ఆచరణలో పూర్తిస్థాయిలో అమలు జరగలేదు. ఎన్నికలు రావటం, అనంతరం ఈ పథకం ముగియటానికి కొద్ది నెలలు మాత్రమే గడువు ఉండటంతో క్షేత్రస్థాయిలో ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లలేకపోయింది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం గడువును మరో ఐదేళ్లపాటు పెంచటంతో సౌర గృహాల లక్ష్యం దిశగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మళ్లీ కదులుతోంది.

మూడేళ్లలో పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం అడుగులు

- ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు 79,871
- సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు 10,470 మంది వెండర్ల నియామకం
- మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో ముందుకు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): కేంద్ర ప్రభుత్వం ఈ పథకం గడువును మరో ఐదేళ్లపాటు పెంచటంతో సౌర గృహాల లక్ష్యం దిశగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మళ్లీ కదులుతోంది. కిందటి ఏడాది నిర్దేశించుకున్న లక్ష్యంతో పాటు ఈ ఏడాది రెట్టింపు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని కార్యరూపంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 20 వేల సౌర గృహ యూనిట్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంగా నిర్దేశించుకోగా.. 2025-26 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దీనికి రెట్టింపుగా అంటే 40,000 సౌర గృహ యూనిట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2026 - 2027 నాటికి మరో 40,000 సౌర గృహ యూనిట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. మొత్తంగా మూడేళ్లలో లక్ష సౌరగృహ యూనిట్లను లక్ష్యంగా పెట్టుకుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ 2026- 27 నాటికి ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్న దిశగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో డ్వాక్రా, డ్వాక్వా మహిళా స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేస్తోంది. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులందరి చేత తమ ఇళ్లపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే విధంగా వారిని కొద్ది రోజులుగా చైతన్య పరుస్తోంది. బ్యాంకర్లను కూడా స్వయం సహాయక సంఘాలకు టై అప్ చేస్తూ ఉధృతంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళుతోంది. సౌర ఫలకాలను బిగించే వెండర్లను కూడా పెద్ద ఎత్తున గుర్తిస్తోంది.

పెరిగిన దరఖాస్తులు

ప్రస్తుతం జిల్లాలో ఉధృతంగా జరుగుతున్న అవగాహనా కార్యక్రమాల వల్ల ఇప్పటివరకు 79,871 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 79,709 దరఖాస్తులకు అనుమతి ఇవ్వడం జరిగింది. మరో 162 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. కేవలం ఒకే ఒక్క దరఖాస్తును మాత్రమే తిరస్కరించారు. ఎందుకంటే ఇంటి మీద సౌరపలకలు పెట్టుకునే పరిస్థితి లేదు. సౌర పలకలు పెట్టుకోవటానికి తగిన చోటు ఉండి ఉండాలి. అలాంటి పరిస్థితి లేనప్పుడు ఆ దరఖాస్తులను తిరస్కరించడం జరుగుతుంది. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి వస్తున్న విశేష స్పందనను దృష్టిలో పెట్టుకుని జిల్లా యంత్రాంగం సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేసే వెండర్లను కూడా పెద్ద ఎత్తున నియమిస్తోంది. ప్రస్తుతం 10,470 వెండర్లను నియమించుకోవడం జరిగింది. ఇప్పటివరకు 988 సౌర గృహ యూనిట్లను పూర్తి చేశారు. వాస్తవానికి వస్తున్న దరఖాస్తులకు, పూర్తవుతున్న సౌర గృహ ప్లాంట్లకు చాలా తేడా ఉంది. ఎందుకంటే విద్యుత్ శాఖ నుంచి ఫీజుబిలిటీ రిపోర్ట్, పరిశీలన, ఇతర అనుమతులు కూడా అవసరం. అలాగే వెండర్ల సమస్య ఉండటం కూడా జాప్యానికి కారణమవుతోంది. జిల్లా యంత్రాంగం వీటిపై కూడా ప్రస్తుతం దృష్టి సారించింది. విద్యుత్ శాఖ పరిధిలో వెంటనే అనుమతులు వచ్చేలా చర్యలు తీసుకుంటోంది.

ఐదు గ్రామాల్లో సంపూర్ణ సౌర గృహాల లక్ష్యం

ఎన్టీఆర్ జిల్లాలోని ఐదు గ్రామాల్లో నూరు శాతం సంపూర్ణ సౌర విద్యుత్ గృహాలను తీర్చిదిద్దాలని జిల్లా యంత్రాంగం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. జగ్గయ్యపేటలో బోదవాడ, షేర్ మహమ్మద్ పేట, కంచికచర్లలో పరిటాల, మైలవరంలో వెల్వడం, కంభంపాడులో అడవినెక్కలం గ్రామాలను సంపూర్ణ సౌర గృహ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా యంత్రాంగం గుర్తించింది. 2026 - 27 నాటికి ఈ గ్రామాలలోని గృహాలన్నీ కూడా సౌరవెలుగులతో విరాజిల్లేలా జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందించింది. స్వయం సహాయక సంఘాల సభ్యులే కాకుండా.. ఆ గ్రామంలో ప్రతి ఇంటికీ సచివాలయ సిబ్బందిని పంపించి ఈ పథకం ప్రయోజనం గురించి వారికి వివరించి వారి అంగీకార పత్రాన్ని తీసుకొని ప్రతి ఇంటిపైనా సౌర పలకలను ఏర్పాటు చేసి సౌరకాంతులను నింపాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. దీని కోసం స్వచ్ఛంద సంస్థలు, ఇతర ఎన్జీవోల సహాయ, సహకారాలను కూడా తీసుకోవాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ-4 పథకంలో భాగంగా కూడా పెద్ద పెద్ద కంపెనీల నుంచి సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద ఆయా గ్రామాలలో పేద ప్రజల గృహాలపై సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయటానికి సహాయ సహకారాలను తీసుకోవాలని కూడా జిల్లా యంత్రాంగం భావిస్తోంది. ఎవరైనా స్వచ్ఛందంగా వచ్చి స్పాన్సర్ చేస్తామన్నా వారి పేరుతో ఎంపిక చేసిన గ్రామాలలోని పేదల ఇళ్లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తారు.

పశువుల సంరక్షణకు 'రెజి వెట్ కేర్' యాప్

- పాడి రైతుకు డిజిటల్ సహకారం
- కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు
- కామధేనులో రెజి వెట్ కేర్ యాప్ ఆవిష్కరణ



రెజి వెట్ కేర్ యాప్ ఆవిష్కరణలో కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎండీ కొల్లి ఈశ్వరబాబు, పాలకవర్గ సభ్యుడు దాసరి బాలవర్ధనరావు తదితరులు

హనుమాన్‌జంక్షన్ రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పాడిపరిశ్రమ అభివృద్ధి మేలు జాతి పశువుల ఉత్పత్తి ద్వారానే సాధ్యమని.. అందుకే కృష్ణామిల్క్ యూనియన్ ద్వారా పాడి రైతులకు డిజిటల్ సహకారం అందించే విధంగా రెజి వెట్ కేర్ యాప్ రూపొందించినట్లు కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. వీరవల్లి ప్రాజెక్ట్ కామధేను(పాల ఫ్యాక్టరీ)లో శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవ సందర్భంగా రెజి వెట్ కేర్ యాప్‌ను పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా కృష్ణామిల్క్ యూనియన్ కృషి చేస్తుందన్నారు. రెజి వెట్ కేర్ యాప్ వల్ల పాడి రైతులు తమ పశువుల ఆరోగ్యం, మేలుజాతి సంతానోత్పత్తి, పోషణ తదితర విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలవుతుందని చెప్పారు. మేలు జాతి పశువుల ఉత్పత్తే లక్ష్యంగా నాణ్యమైన మేలుజాతి వీర్యంతో ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్‌తో అత్యధిక పాల ఉత్పత్తి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. పాల ఉత్పత్తిని పెంపొందించేందుకు మేలు జాతి పశువులు, నాణ్యమైన పశువైద్యం, పర్యవేక్షణ నిమిత్తం గత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.4 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. పాడిరైతులు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మేలుజాతి పశువుల ఉత్పత్తి తద్వారా పాల ఉత్పత్తి పెంచుతూ మనదైన కృష్ణామిల్క్ యూనియన్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు, శనగల వెంకటశివజ్యోతి, పల్లగాని కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

'చాటింగ్.. డేటింగ్' యువకుడి అరెస్టు

- 20 గ్రాముల బంగారం స్వాధీనం
- సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్



నిందితుడిని మీడియా ఎదుట హాజరుపర్చిన ఏసీపీ దామోదర్, మాచవరం సీఐ ప్రకాష్

గుణదల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): డేటింగ్ యాప్ ద్వారా యువతులను పరిచయం చేసుకుని, తాను బిజినెస్ మ్యాన్‌నని నమ్మించి వారిని హోటల్‌కు పిలిపించుకుని బంగారు నగలతో ఉడాయించే యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 20 గ్రాముల బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. మాచవరం పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెంట్రల్ జోన్ ఏసీపీ దామోదర్ ఈ కేసు వివరాలు వెల్లడించారు. ఆయన మాటల్లో.. కోనసీమ జిల్లాకు చెందిన యువతి ఓ కంపెనీలో పనిచేయు నిమిత్తం విజయవాడ వచ్చి వెటర్నరీ కాలనీలో హాస్టల్‌లో ఉంటుంది. సదరు యువతికి రెండు నెలల క్రితం లవ్లీ డేటింగ్ యాప్‌లో చౌదరి అనే యువకుడు పరిచయమయ్యాడు. తాను బిజినెస్ మ్యాన్‌నని, తనది విశాఖపట్నం అని చెప్పి కొద్ది రోజులు టెలిగ్రామ్ యాప్ ద్వారా మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 21వ తేదీన ఫోన్ చేసి హోటల్‌కు రమ్మని చెప్పగా, మరుసటి రోజు 22వ తేదీన యువతి హోటల్‌కు వెళ్లింది. అక్కడ వారు మాట్లాడుకునే క్రమంలో బలవంతం చేయాలని ప్రయత్నించగా, యువతి ప్రతిఘటించడంతో యువకుడు జేబులోని కత్తిని బయటికి తీసి బెదిరించాడు. ఆమె ధరించిన బంగారు ఆభరణాలన్నీ లాక్కుని చేతులు కట్టేసి అక్కడి నుంచి ఉడాయించాడు. కొద్ది సేపటి తర్వాత ఆమె అక్కడి నుంచి బయటపడి మాచవరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మాచవరం సీఐ ప్రకాష్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తును వేగవంతం చేశారు. నిందితుడు బాపట్ల జిల్లాకు చెందిన కిలారి నాగతేజ(23)గా గుర్తించారు. అతని తల్లిదండ్రులు బతుకు దెరువు నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నారు. నాగతేజ బీటెక్ చదువుకునే క్రమంలో చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించేందుకు ఈ విధానాన్ని ఎంచుకుని, ఇప్పటికే హైదరాబాద్ పరిసరాల్లో పలువురు యువతులను మోసం చేసి జైలుకు వెళ్లినట్లు ప్రాథమికంగా ఆధారాలు సేకరించారు. కిలారు నాగతేజను కనకదుర్గ వారధి వద్ద అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 20 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. 2023లో నాగతేజ హైదరాబాద్‌లోని ఎల్.బి.నగర్, చైతన్యపురి, మెయినాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ముగ్గురు యువతులను నమ్మించి ఇదే తరహాలో బంగారు నగలతో ఉడాయించినట్లు రికార్డులు ఉన్నాయి. గత ఫిబ్రవరిలోనే జైలు నుంచి నాగతేజ బయటికి వచ్చాడు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన మాచవరం సీఐ ప్రకాష్, ఎస్ఐ జి.శంకర్, సిబ్బందిని సీపీ ఎస్వీ రాజశేఖర్ బాబు అభినందించారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

- పౌరసరఫరాల మేనేజర్ టి.వి. సతీష్

విజయవాడ, ఏప్రిల్ 26 (ఆంధ్రప్రదేశ్): దళారులను నమ్మి మోసపోవద్దని, ధాన్యాన్ని విక్రయించే రైతులు జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ టి.వి.సతీష్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. జిల్లాలో మొత్తం 107 రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గోనె సంచులతో పాటు కూలీలు, రవాణా సౌకర్యం అవసరమైనవారికి వాహనాలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఏ- గ్రేడ్ ధాన్యానికి కనీస మద్దతు ధర రూ. 2,320 గాను, సాధారణ రకం ధాన్యానికి రూ.2.300 నిర్ణయించినట్లు తెలిపారు. తిరువూరు డివిజన్ పరిధిలో 41, విజయవాడ డివిజన్‌లో 25, నందిగామ డివిజన్‌లో 41 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వాతావరణం ప్రతికూలంగా ఉన్న సమయంలో కూడా కొనుగోలు కేంద్రాల దగ్గర కనీస మద్దతు ధరకు అమ్ముకోవచ్చని తెలిపారు. వాతావరణం దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో 1000 టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని, ఎంటీయు 1010 రకం ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అక్కడెక్కడే..!

(5వ పేజీ తరువాయి)

టెండర్‌ను దక్కించుకున్నాడు. ఈ మూడు డ్రెయిన్ల పొడవు సుమారు 10 కిలోమీటర్లు. వీటి వెంబడి చెరువులుండగా, ఇక్కడే ఒకవైపు నుంచి మాత్రమే కిక్కిసను తొలగించారని, కేవలం 25 శాతం మేర మాత్రమే తొలగింపు జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ కూడా డ్రెయినేజీ అధికారులు.. పనుల పర్యవేక్షణలో అలసత్వం వహించారనే ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే బిల్లులు చేసుకునేందుకు కాంట్రాక్టర్ సిద్ధపడగా, డ్రెయినేజీ అధికారులు సహకరించారని నీటి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.

డ్రెయినేజీ అధికారుల నిర్లక్ష్యంతో..

లక్షలాది రూపాయలు ఖర్చు చేసినా.. మూడు నెలలు తిరగక మునుపే డ్రెయిన్లలో కిక్కిస దర్శనమిస్తోంది. కిక్కిస తొలగింపు పూర్తిగా చేయకుండానే డ్రెయినేజీ అధికారులు బిల్లులు చెల్లించడానికి సిద్ధపడటంపై నీటి సంఘాలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ అలసత్వానికి అధికారుల నిర్లక్ష్యం తోడు కావడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నిజనిజాలను బహిర్గతం చేయాలని నీటి సంఘాలు, రైతులు కోరుతున్నారు.

విచారణాధికారినే మార్చేశారు..!

(5వ పేజీ తరువాయి)

విచారణకు ఆదేశించారు. విచారణాధికారిగా జిల్లా సివిల్ సప్లయిస్ డీఎంను నియమించారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో డీఎం పసిగట్టడంతో సిండికేట్‌లోని ఓ నేత భయపడ్డారు. పార్టీ మారటంతో తనకు వచ్చిన అధికారాన్ని ఆసరాగా చేసుకుని ఓ కీలక నేతపై ఒత్తిడి తెచ్చి మరీ నెల రోజుల్లోనే డీఎంను బదిలీ చేయించారు. ఆయన యథాతథంగా రిపోర్టు ఇస్తే సిండికేట్ త్రయం వ్యాపారానికి ఎక్కడ దెబ్బ పడుతుందోనని భావించే ఈ పనిచేశారు. అంతకుముందు ఉన్న సివిల్ సప్లయిస్ డీఎంను తీసుకొచ్చుకున్నారు. ఈయన కూడా గతంలో ఈ సిండికేట్ త్రయం ఇలాకాలోనే పనిచేయగా, అనూహ్యంగా కొద్ది నెలలకే బదిలీ అయ్యి వెళ్లిపోయారు. ఈ అంశంపై కలెక్టర్ లక్ష్మీశ దృష్టి సారించి విచారణాధికారిని మార్చాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది.

రెవెన్యూ మేడమ్

(5వ పేజీ తరువాయి)

వద్ద పంచాయితీ పెట్టి అక్కడే బేరాలు కుదుర్చుకుంటున్నారు. బేరాలు కుదిరిన ఫైళ్లకు ఒకటీ, రెండురోజుల్లో అనుమతులు ఇచ్చేస్తున్నారని రియల్ ఎస్టేట్ వ్యాపారులు బాహాటంగానే చెబుతున్నారు.

ధ్రువీకరణపత్రాల జారీలో వసూళ్లు

వివిధ కారణాలతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో తీసుకోని వారికి డివిజన్‌స్థాయి కార్యాలయంలో జారీ చేస్తారు. ఎవరైనా ఈ పత్రాల జారీకోసం దరఖాస్తు చేసుకుంటే, అందుకు సంబంధించిన కారణాలు, ఎంతమేర లబ్ధి చేకూరుతుంది, తదితర విషయాలపై కార్యాలయ సిబ్బంది, అధికారులు గుచ్చిగుచ్చి ప్రశ్నిస్తున్నారు. ఈ పత్రాలు జారీచేస్తే పెద్దమొత్తంలో ప్రయోజనం కలుగుతుంది కాబట్టి, తమకు కూడా నగదు ఇవ్వాలని అర్జీదారులకు బాహాటంగానే చెప్పేస్తున్నారు. దీంతో రెండు, మూడు మండలాలకు చెందిన అర్జీదారులు నేరుగా జిల్లాస్థాయి అధికారికి ఈ అంశంపై ఫిర్యాదులు చేశారు. దీంతో జిల్లాస్థాయి అధికారి.. 20 రోజుల క్రితం ఈ డివిజన్‌స్థాయి అధికారిని తన కార్యాలయానికి పిలిపించి పనితీరు మార్చుకోకుంటే ఇబ్బందులు పడతావని హెచ్చరించారు. ఈ పరిణామం అనంతరం ఒకటీ, రెండు రోజుల పాటు సవ్యంగా పనిచేసిన ఈ అధికారి మళ్లీ పాతపద్ధతిలోకి వెళ్లిపోయారని రెవెన్యూ అధికారులు, సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. ఈ అధికారి తీరుపై వరుస ఫిర్యాదులు వస్తుండటంతో జిల్లాస్థాయి అధికారి ఒకరు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని రెవెన్యూ ఉద్యోగులు చెబుతున్నారు.

సత్కార్యం

(5వ పేజీ తరువాయి)

జమ్ముల శ్యామ్‌కిషోర్, కొమ్మినేని సత్యనారాయణ ఉన్నారు. ఈ జాబితాను అధికారికంగా ఖరారు చేయలేదు. మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉంది.

తుదిదశకు చేరుకుంటున్న ఏర్పాట్లు

అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సభ ఏర్పాట్లు తుదిదశకు చేరుకుంటున్నాయి గ్యాలరీలు, వేదికల పనులు పూర్తికావచ్చాయి. మోదీ కూర్చునే వేదికపై 20 మంది అతిథులకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఈ వేదిక పక్కనే వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు 30 మంది కూర్చునేలా మరో వేదికను సిద్ధం చేస్తున్నారు. ప్రధాన వేదిక దిగువన ముందు వరసన ప్రజాప్రతినిధులు, అధికారులు కూర్చోవటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదు వేల మంది రైతులు కూర్చునేలా గ్యాలరీలు సిద్ధమవుతున్నాయి.

రూ.30,885 కోట్ల పెట్టుబడులు

అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపన పనుల నేపథ్యంలో రాజధానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని సీఆర్‌డీఏ అధికారులు అంచనా వేస్తున్నారు. రాజధాని పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టడానికి ముందే.. అంటే ఇప్పటికే రూ.30,885.5 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఎడ్యుకేషన్, ఆర్అండ్‌డీ విభాగంలో బిట్స్ అమరావతి, ఎక్స్‌ఎల్ఆర్ఐ, వీఐటీ ఏపీ, ఏఐఐఎంఎస్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమయ్యాయి. ప్రభుత్వ రంగంలో సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, విదేశీ భవన్, హడ్కో, హెచ్‌సీఎల్ వంటి సంస్థలు ముందుకొచ్చాయి. ఆరోగ్య రంగంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, బసవతారకం కేన్సర్ ఆసుపత్రి, ఈఎస్ఐసీ, బ్యాంకింగ్ రంగంలో ఆర్‌బీఐ, నాబార్డు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఏర్పాటు కానున్నాయి. ఆతిథ్య రంగంలో హిల్టన్, మారియట్, నోవాటెల్, క్రౌన్ ప్లాజా వంటి సంస్థలు ఆసక్తి చూపిస్తున్నాయి. కాగా, అమరావతి పునర్నిర్మాణ పనుల తర్వాత భారీ ఎత్తున పెట్టుబడులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా క్వాంటమ్ వ్యాలీ సెక్టార్‌లో భారీ పెట్టుబడులు రావచ్చని భావిస్తున్నారు. దేశంలోనే మొదటిసారిగా సూపర్ కంప్యూటర్ వ్యవస్థ ఏర్పాటుకానుంది. క్వాంటమ్ వ్యాలీలో ఐబీఎం, టీసీఎస్, ఎల్అండ్‌టీ, ఐఐటీ మద్రాస్ వంటి సంస్థలు భాగస్వామ్యం కానున్నాయి. సీఐఐ నేతృత్వంలో ప్రపంచస్థాయి గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కూడా ఏర్పాటు కానుంది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	226
చికెన్ స్కిన్‌లెస్	236



నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 425

టెన్త్‌లో ప్రతిభ చాటిన అన్నదమ్ములకు కలెక్టర్ అభినందన

మచిలీపట్నం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులైన అన్నదమ్ములను కలెక్టర్ బాలాజీ తన చాంబరులో శనివారం అభినందించారు. ఇందుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు దుబ్బాకుల దుర్గయశ్వంత్ 591, దుబ్బాకుల వీర వెంకట నాగేంద్ర 589 మార్కులు సాధించారు. వారు తల్లిదండ్రులు నరసింహరావు, నాగదుర్గ, హెచ్‌ఎం సీతారామ్‌తో కలిసి కలెక్టర్‌ను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరికి స్మార్ట్ వాచ్‌లను కలెక్టర్ అందజేశారు. డీఈవో పీవీజే రామారావు పాల్గొన్నారు.



కలెక్టర్‌తో టెన్త్ టాపర్స్

మత సామరస్యాన్ని కాపాడుకుందాం

ఉగ్రదాడులకు వ్యతిరేకంగా కొవ్వొత్తుల ప్రదర్శనలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పాకిస్తాన్ చేస్తున్న ప్రతి పాపాన్ని ప్రకృతి లెక్కకడుతోందని, మనదేశ ప్రజలు పాకిస్తాన్ దుశ్చర్యలకు సరైన సమయంలో సమాధానం చెబుతారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఏపీ ఎక్స్‌సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరంకి సెంటరు నుంచి రామాలయం వరకు జరిగిన కొవ్వొత్తుల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఏపీ ఎక్స్‌సర్వీస్‌మన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మోటూరి శంకరరావు, టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావులు మాట్లాడుతూ, కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల దాడులను ముస్లింలే ర్యాలీలు నిర్వహించి ఖండిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కోయ ఆనంద్‌ప్రసాద్, యువనేత బోడె వెంకట్రామ్, మునిసిపల్ కమిషనర్ భవానీప్రసాద్, మోటూరి శంకరరావు, ఠాగూర్, అబ్దుల్ ఖలీల్, ఎస్కేవలి, యాళ్ల చక్రవర్తి, బోడె సురేంద్ర, పిడికిటి గోపాలకృష్ణ, బొంగరాల అబ్రహం, రామినేని శివాజీ తదితరులు పాల్గొన్నారు. ●కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యలకు వ్యతిరేకంగా మండల సీపీఎం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. యనమలకుదురులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉగ్రవాదుల దారుణాలను ఎండగట్టారు. కార్యక్రమంలో షేక్ ఖాసిం, ఆవాజ్, ఉప్పాడ త్రిమూర్తులు, ముస్లిం పెద్దలు ముజఫర్ అహ్మద్, మౌలాలి, బాజాని, అస్లాం బాయ్, షేక్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** కశ్మీర్‌లో టెర్రరిస్టుల ఉన్మాద చర్య లను ఖండిస్తూ, పహ ల్గాంలో టెర్రరిస్టుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియచేస్తూ ఉయ్యూరులో శనివారం సాయంత్రం యూటీ ఎఫ్, సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన, కొవ్వొ త్తుల ప్రదర్శన నిర్వహించారు. కె.శివనాగేంద్రం, మాల్యాద్రి, కీర్తి పాల్గొన్నారు. ● ఉగ్రవాదుల కాల్పుల్లో అశువులు బాసిన వారికి సంతాప సూచకంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేషగిరిరావు, ఉద్యోగులు, సిబ్బంది, కార్యదర్శులు నివాళులర్పించారు. **హనుమాన్‌జంక్షన్ :** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు అమాయకులైన 28 మంది పర్యాటకులపై జరిపిన దాడి ఆటవికమని జనసేన నియో జకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేశ్‌బాబు అన్నారు. ఉగ్రవాద దాడిని ఖండిస్తూ శుక్రవారం రాత్రి జంక్షన్‌లో రమేశ్‌బాబు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్లలో ర్యాలీ జరిపి సెంటర్‌లో మానవ హారం నిర్వహించారు. మృతులకు సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్ర మంలో జనసేన నాయకులు వడ్డి శివ నాగేశ్వరరావు, అహమ్మద్, ఏలూరు జిల్లా తెలుగు మహిళా నాయకురాలు వడ్డి వాసవి, వీరమహిళలు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.





పోరంకి ర్యాలీలో ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ సభ్యులు, ఎమ్మెల్యే బోడె ప్రసాద్.. ఉయ్యూరులో యూటీఎఫ్, సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రదర్శన

నీటి తీరువా బకాయిలు చెల్లించాలి

ఉయ్యూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు మండల పరిధిలో 1433, 1434 ఫసలీలకు సబంధించి నీటి తీరువా వసూలుకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం డిమాండ్ నోటీసులు సిద్ధం చేసినట్టు మండల తహసీల్దార్ ఎం సురేశ్‌బాబు శనివారం తెలిపారు. రైతులు చెల్లించవలసిన బకాయి వివరాలు గ్రామ సచివాలయంలో తెలుసుకుని చెల్లించవచ్చని, దీనికి సంబంధించి పూర్తి సమాచారానికి గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. నీటి తీరువా చెల్లించిన మొత్తానికి తప్పనిసరిగా గ్రామ సచివాలయం నుంచి రసీదు తీసుకోవాలని సూచించారు.

వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్ (గన్నవరం), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా వడదెబ్బ నివారణపై ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ప్రోగ్రాం పర్యవేక్షణ అధికారి పి.గీతప ద్మజ అన్నారు. ముస్తాబాద పీహెచ్‌సీని శనివారం సందర్శించి ఆశావర్కర్లకు చీరల యూనిఫాంను అందజేశారు. వడదెబ్బకు గురైన వారికి ఆసుపత్రిలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వడదెబ్బకు గురైన వారికి తక్షణ వైద్య సహాయం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు.

నోబుల్ హైస్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే బోడె అభినందన

గంగూరు (కంకిపాడు), ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : టెన్త్ పరీక్ష ఫలితాల్లో నియోజకవర్గంలోనే టాప్ ప్లేస్‌లో నిలిచిన నోబుల్ హైస్కూల్ విద్యార్థులను, విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అభినందించారు. గంగూరులోని నోబుల్ హైస్కూల్‌లో శని వారం జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులను ఆయన అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్న లక్ష్యంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతగానో శ్రమిస్తున్నారని, తల్లిదండ్రుల కష్టాన్ని శ్రమను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు రాణించటం అభినందనీయమన్నారు. హైస్కూల్ లో అత్యధిక మార్కులు సాధించిన 19 మంది విద్యార్థులకు రూ. 3 వేలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయలక్ష్మి, డైరెక్టర్ రాజ వంశవర్ధన్, ఎంపీటీసీ మాజీ సభ్యులు బాషా, అబ్దుల్ సలాం, ఆనంద్ ప్రసాద్, అనుమోలు ప్రభాకర్, సంగెపు రంగారావు, అబ్దుల్ గౌస్, ఇర్ఫాన్ పాషా, మాజీ సర్పంచ్ ఉమాయన్ పాల్గొన్నారు.



టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన నోబుల్ హైస్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

30న ఉయ్యూరులో జాబ్ మేళా

ఉయ్యూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 30న ఉయ్యూరు ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ఉపాధి అధికారి, డి విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. నరేశ్‌కుమార్ తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, బీ ఫార్మసీ, పీజీ పూర్తిచేసిన యువతీ యువకులు అర్హులని, ఎంపికైన వారికి ఆసక్తికర వేతనంతో పాటు ఇతర సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. వివరాలకు 9618713243, 8885159008, 7981368429 సెల్ నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

మ్యూజిక్ విద్యార్థిని నాగసౌమ్యప్రదీప్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : కోడూరుపాడుకు చెందిన జలగం నాగసౌమ్యప్రదీప్ మ్యూజిక్ విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం చేసుకున్నారు. విజయవాడలోని హలేల్ మ్యూజిక్ స్కూల్ విద్యార్థులు పాస్టర్ ఆగస్టీన్ దండంగి ఆధ్వర్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు కోసం 1090మంది విద్యార్థులు పియానో స్వరాలను ఇన్‌స్టాగ్రామ్‌లో అప్‌లోడ్ చేశారు. ఇందులో 1046 మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. అందులో పాల్గొన్న నాగసౌమ్య ప్రదీప్‌కు విజయవాడ మెట్రోపాలిటన్ చర్చిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్, మెడల్‌ను అందజేశారు.



సర్టిఫికెట్, మెడల్‌ను అందుకుంటున్న నాగసౌమ్యప్రదీప్

ముప్పాపై సస్పెన్షన్ ఎత్తివేత

కంకిపాడు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : జనసే న పార్టీ నాయకుడు ముప్పా రాజాపై ఆ పార్టీ అధిష్టానం శనివారం సస్పెన్షన్‌ను ఎత్తివేసింది. సంక్రాంతి వేడుకల సందర్భంగా కంకిపాడులో నిర్వహించిన కోడి పందేలు నేపథ్యంలో క్రమశిక్షణ కమిటీ రాజాను సస్పెండ్ చేసింది. అనంతరం పార్టీ అధిష్టానికి రాజా వివరణ ఇచ్చారు. వివరణకు సంతృప్తి చెందిన పార్టీ అధిష్టానం విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ శనివారం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు. పార్టీలో సాధారణ కార్యకర్తగా పాల్గొనాలని, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ బాధ్యతలతో ఎటువంటి సంబంధం లేదని, వివాదాలకు దూరంగా ఉండా లంటూ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విజయవాడరూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నున్నలో ప్రకృతి వ్యవసాయంపై శనివారం రైతులకు అవగాహన సదస్సు జరిగింది. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యలో స్థానిక రైతుసేవా కేంద్రం-2లో జరిగిన సదస్సుకు మండల వ్యవసాయ అధికారి రంగనాథ్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు

ఉంగుటూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : భూసార పరీక్షలతో రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయాధికారి వీవీఎస్ఆర్ఎస్ హరీష్‌కుమార్ అన్నారు. శనివారం ఉంగుటూరులో వీఏఏల ఆధ్వర్యంలో రైతుల పొలాల్లో జరుగుతున్న మట్టి నమూనా సేకరణను ఏఈవో బి.దుర్గానాగేశ్వరరావుతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సం దర్భంగా భూసార పరీక్షల వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు.

ప్రత్యేక పూజలు

హనుమాన్‌జంక్షన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : బాపులపాడు బ్రహ్మసూత్ర మరకత లింగ శివాలయంలో శనివారం స్వామి ఆలయంలో మాస శవరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు ఘనం గా నిర్వహించారు. స్వామివారికి గణపతి పూజ, విశేష ద్రవ్యాలతో రుద్రాభిషేకం, అమ్మవారికి శ్రీసూక్తం విధానంలో కుంకుమ పూజ జరిపారు. నందీశ్వరుడికి రుద్రహోమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ గూడవల్లి చిన్నా, కొల్లి వెంకట్రావు, తమిరి రమేశ్, నాగయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో జాప్యం అరికట్టాలి

కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ జమలయ్య

విజయవాడ రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యాన్ని అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పలువురు రైతు సంఘం నేతలు నున్న గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడగా ధాన్యం కొనుగోలు విషయంలో జాప్యం జరుగుతుండటం వలన తాము ఇబ్బంది పడుతున్నామని నేతల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జమలయ్య మాట్లాడుతూ, ధాన్యం తరలింపు విషయమై రైతులకు అధికారులు సరిపడా వాహనాలను గాని సంచులను గాని సమకూర్చలేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు రైతుల సమస్యపై స్పందించి రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే మిల్లర్లు దోపిడీని అరికట్టి రైతుల వద్ద మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. సంఘం నేతలు కె. శ్రీనివాసరెడ్డి, భాస్కరరెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



డ్రెయినేజీ పూడికతీత పనులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

గన్నవరాన్ని సుందరంగా తీర్చిద్దుతా

పల్లెనిద్రలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి పనులు చేపడుతూనే సామాజిక సమస్యలను పరిష్కరిస్తూ గన్నవరాన్ని సుందరవనంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరంలో గ్రామసభ అనంతరం పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీతిరుపతమ్మ ఆలయ కళ్యాణ మండపంలో వివిధ శాఖల అధికారులతో, పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సామాజిక, వ్యక్తిగత సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీర్ఘకాలిక సమస్యలను నాయకులతో చర్చించి పరిష్కార మార్గాలను సూచించారు. అనంతరం పార్టీ పటిష్టతపై క్షేత్రస్థాయిలో తీసుకోవాలిసిన చర్యలపై నాయకులతో చర్చించారు. ఉదయం తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకుడు జాస్తి శ్రీధర్ అమ్మవారి శేషవస్త్రాన్ని, చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు బహుకరించారు. పాటిదిబ్బ వద్దకు చేరుకుని డ్రైనేజీ పూడికతీతపనులకు జేసీబీకి పూజలు చేశారు. బీసీ కమ్యూనిటీ హాలు శిథిలావస్థకు చేరుకుందని నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ టి. ఝాన్సీ ఎమ్మెల్యేను కోరారు. గన్నవరం సామాజిక వైద్యశాలకు చేరుకుని ప్రహరీ నిర్మాణం, అభివృద్ధి పనులను పరిశీలించారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సీఎస్సార్ నిధుల ద్వారా అందించిన ఏసీలు, ఫ్రిడ్జ్‌లు, రోగుల బెడ్లు, కంప్యూటర్‌లను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు అందజేశారు. వైద్యశాలలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆయన తెలిపారు. గాంధీబొమ్మ సెంటరు నుంచి ఆగిరిపల్లి రోడ్ వరకూ పాదయాత్ర చేస్తూ రెండురోజుల క్రితం చేపట్టిన అక్రమణల తొలగింపు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ పడమట రంగారావు, ఉపసర్పంచ్ పాలడుగు నాని, టీడీపీ నాయకులు జాస్తి ఫణిశేఖర్, బడుగు ఝాన్సీ, నూతక్కి సునీల్, అట్లూరి రాజశేఖర్, పరుచూరి నరేష్, రామినీడు బసవపూర్ణయ్య, దేవినేని సులోచన, కాట్రగడ్డ అరుణకుమారి, మండవ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పాడిపరిశ్రమ అభివృద్ధికి పశువైద్యులే కీలకం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమగా ఉంటూ పాడిరైతు కుటుంబాల ఆర్థికాభివృద్ధికి సహకారమందించే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే పశువైద్యులు సమయానుకూలంగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు సూచించారు. వీరవల్లి ప్రాజెక్ట్ కామధేను (విజయ పాల ఫ్యాక్టరీ)లో శనివారం నిర్వహించిన ప్రపంచ పశువైద్య దినోత్సవ సందర్భంగా డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావును కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ కొల్లి ఈశ్వరబాబు, జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు, శనగల వెంకట శివజ్యోతి, పల్లగాని కొండలరావు, సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావును సత్కరిస్తున్న విజయ చైర్మన్ చలసాని ఆంజనేయులు, సిబ్బంది.



నాగార్జున ఆసుపత్రికి వచ్చిన గుర్తింపు సర్టిఫికెట్‌ను ప్రదర్శిస్తున్న ఎండీ డాక్టర్ జగన్మోహనరావు, వైద్యులు

ఎండోస్కోపీలో 'నాగార్జున'కు జాతీయ గుర్తింపు

- సురక్షిత, నాణ్యమైన ఎండోస్కోపీలో మైలురాయి
- ఆసుపత్రి ఎండీ డాక్టర్ కొడాలి జగన్మోహన్‌రావు

పెనమలూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కానూరు నాగార్జున ఆసుపత్రికి ఎండోస్కోపీలో జాతీయ గుర్తింపు లభించిందని ఆసుపత్రి ఎండీ డాక్టర్ కొడాలి జగన్మోహన్‌రావు తెలిపారు. శనివారం ఆసుపత్రి ఆవరణలోని అమెరికన్ ఆంకాలజీ విభాగంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులతో కలిసి ఆయన మాట్లాడారు. అత్యంత సురక్షిత, నాణ్యతాప్రమాణాలతో కూడిన సేవలందించే నాగార్జున ఆసుపత్రి గ్యాస్ట్రో ఇంటెస్టినల్, పల్మనాలజీ ఎండోస్కోప్ విభాగం నాణ్యత ప్రమాణాలను పెంపొందించిందని తెలిపారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ అక్రిడేటెడ్ హెల్త్‌కేర్ ఆర్గనైజేషన్స్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఎండోసేఫ్ ఆడిట్‌లో భాగంగా ఆసుపత్రికి ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు, గౌరవం లభించాయన్నారు. ఎండోసేఫ్‌లో భాగంగా పరీక్షించిన 174 అంశాల్లో స్టెరిలైజేషన్, డాక్యుమెంటేషన్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, రిస్క్ మేనేజిమెంటు వాటితో సహా నాగార్జున ఆసుపత్రి జాతీయ అత్యున్నత ప్రమాణాలను అందుకొందన్నారు. ఎంతోమందికి జీర్ణకోశ వ్యాధుల నిర్ధయంలో కీలకపాత్ర పోషించడమే కాకుండా ఎండోస్కోపీ చికిత్స ఇవ్వడం ద్వారా ప్రాణాలను రక్షించామన్నారు. తమ ఆసుపత్రికి వచ్చిన గుర్తింపు సర్టిఫికేట్‌ను ప్రదర్శించారు. ఆసుపత్రి సీఏవోలు డాక్టర్ ధనిష్ఠ, డాక్టర్ అబ్బాస్, వైద్యులు డాక్టర్ భవన్నారాయణ, డాక్టర్ సంతోషి, డాక్టర్ శ్వేతాపరిమళ, డాక్టర్ ఇందిరారాణి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ నాటి సు'గ్రంథాలు..?'

స్వాతంత్ర్యోద్యమంలో గ్రంథాలయ ఉద్యమం మరువలేనిది ● నేడు ఆదరణ కోల్పోతున్న వైనం ● గ్రంథాలయాల పునర్వికాసం కోసం నేడు బెజవాడలో కార్యాచరణ



సర్వోత్తమ గ్రంథాలయం

ఒకప్పుడు జాతీయోద్యమాన్ని రగిల్చిన గ్రంథాలయాలు నేడు.. మనుగడ కోసం పోరాడాల్సి వస్తోంది! డిజిటల్ యుగంలో గ్రంథాలయాల మనుగడ మరింత సంక్లిష్టంగా మారుతోంది. గ్రంథాలయాలకు ఆదరణ దెబ్బతింటోంది. ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. సమాజాన్ని మేల్కొలుపుతూ చైతన్యాన్ని రగిల్చే గ్రంథాలయాల వికాసానికి ఇప్పుడు ఉద్యమం చేయాల్సి వస్తోంది. నాడు గ్రంథాలయాలు జాతీయోద్యమాన్ని చేయిస్తే.. నేడు గ్రంథాలయాల వికాసానికి ఉద్యమం చేయాల్సి వస్తోంది. బెజవాడ వేదికగా ఆదివారం గ్రంథాలయ పునర్వికాస వేదిక ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్‌షాప్ జరుగనుంది. గ్రంథాలయాల ప్రభుత్వాలు రాజకీయాలకతీతంగా చేపట్టాల్సిన చర్యలు వంటివి చర్చించి ఒక కార్యాచరణను రూపొందించటం జరుగుతుంది. ఆ కార్యాచరణ దిశగా గ్రంథలయ వికాసోద్యమాన్ని నడిపించనున్నారు.

- విజయవాడ, ఆంధ్రజ్యోతి



కాకాని భవన్‌లోని రాగూర్ గ్రంథాలయం

గ్రంథాలయాల పునర్వికాసానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించడానికి నగరంలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఉదయం 9.30 నుంచి సాయంత్ర 5.30 గంటల వరకు సదస్సులు జరగబోతున్నాయి. ఇందులో గ్రంథాలయాల పునర్నిర్మాణం, నేటితరానికి పుస్తక పఠన ఆవశ్యకత, గ్రంథాల్లో సాహిత్యానికున్న ప్రాధాన్యత అనే అంశాలపై సదస్సులు నిర్వహించబోతున్నారు. గ్రంథాలయ పునర్వికాస వేదిక ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రానికి చెందిన సాహితీ, విద్యారంగ ప్రముఖులు, కేంద్ర, రాష్ట్ర సాహిత్య పురస్కార గ్రహీతలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. నేటితరం విద్యార్థులు, ప్రజలకు గ్రంథాలయం విలువ తెలిపే ప్రయత్నమిది. దశాబ్ధంన్నర కిందట ఎలాంటి సమాచారం, సామాజిక, మానసిక వికాసానికి చెందిన పుస్తకాలు కావాలన్నా గ్రంథాలయాలను ఆశ్రయించేవారు. స్మార్ట్‌ఫోన్ వచ్చాక సమాజంలో ప్రజలు నిత్యం వాడే వస్తువులు ఎలా మరుగున పడిపోయాయో, అలాగే గ్రంథాలయాలను కూడా సమాజం మరిచిపోయే స్థితికి వచ్చింది.

వందేళ్ల క్రితమే ప్రారంభం

ప్రజలకు సామాజిక స్పృహ కలిగించడం, జాతీయోద్యమానికి ఊతం ఇవ్వడం, ప్రజల్లో మానవత్వ వ్యక్తిత్వ వికాసం పెంపొందించడం వంటి లక్ష్యాలతో స్వాతంత్రోద్యమకాలంలో వందేళ్ల కిందట గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైంది. 1916లో విజయవాడ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఏర్పడి, అప్పట్లో ఈ ఉద్యమం వాడవాడలా విస్తరించింది. దేశంలో అనేక సంఘసంస్కరణలకు పునాదులు వేసింది కూడా గ్రంథాలయ ఉద్యమమే. వయోజన విద్య, స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి చేసి అస్పృశ్యత నివారణకు నడుం కట్టడమే కాకుండా, నాడు దేశ ప్రజలను స్వాతంత్రోద్యమ పోరాట యోధులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖపాత్ర పోషించింది. ఈ ఉద్యమ స్ఫూర్తితో తెలుగు రాష్ట్రంలో లెక్కలేనన్ని గ్రంథాలయాలు ఏర్పడ్డాయి. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భాషా ప్రాతిపదికన అప్పటి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల విభజన చేసింది. కొంతకాలానికే 1960లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చట్టం ఏర్పడింది. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా గ్రంథాలయ సంస్థలు, శాఖా గ్రంథాలయాలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద గ్రంథాలయాలు ఏర్పడ్డాయి.

సెస్సులతో గ్రంథాలయాల అభివృద్ధి.!

గ్రంథాలయ శాసనచట్టం ప్రకారం ప్రజలు చెల్లించే ఆస్తిపన్ను, ఇంటి పన్నులో ప్రతి రూపాయిలో ఎనిమిది పైసలు గ్రంథాలయ సెస్సు వసూలు చేసి గ్రంథాలయ నిధిని ఏర్పాటు చేశారు. ఈ నిధి నుంచి గ్రంథాలయ సంస్థలు తమ ఆధీనంలో గల గ్రంథాలయాలను నిర్వహిణ చూసుకుంటాయి. రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్ధతిలో సిబ్బందికి జీతభత్యాలను చెల్లిస్తుంది. ఈ రకంగా రాష్ట్రంలో గ్రంథాలయ సేవలను విస్తృతం చేసింది. అయితే కాలక్రమంలో ప్రభుత్వం దీనిపై శ్రద్ధ పెట్టకపోవడం, ప్రజలు కూడా ఆసక్తి చూపకపోవడంతో 1986 తర్వాత నుంచి గ్రంథాలయ అభివృద్ధి కుంటుపడింది. పుస్తకాలు కొనుగోలు చేయకపోవడం, సిబ్బంది కొరత, వారిని భర్తీ చేయకపోవడం, గ్రంథాలయాల నిర్వహణ సజావుగా లేకపోవడంతో కొత్త గ్రంథాలయాల స్థాపన జరగకపోవడంతో ఈ వ్యవస్థ దాదాపు స్తంభించిపోయింది. రాష్ట్ర విభజన తరువాత ఈ పదేళ్లలో రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ పాలనా భవనాన్ని కూడా నిర్మించుకోలేకపోయిందటే గ్రంథాలయ శాఖ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతుల పరిరక్షణకు గ్రంథాలయ ఉద్యమం దన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్రోద్యమానికి ఊపిరి పోయడంతో పాటు తెలుగుజాతి సఖ్యత, సంస్కారం, సామాజిక స్పృహ పెంపు, సాంఘిక చైతన్యానికి గ్రంథాలయ ఉద్యమం దోహదపడిందంటే అతిశయోక్తి కాదు.



పునర్వికాసానికి ఉద్యమం

జాతి ఔన్నత్యానికి, ఉన్నతికి కొలమానం లాంటి గ్రంథాలయ వ్యవస్థను సంరక్షించుకోవడానికి గ్రంథాలయ పునర్వికాస ఉద్యమం ప్రారంభించాలని పుస్తకప్రియుల వాదన. దానికనుగుణంగా గ్రంథాలయాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని రాష్ట్ర గ్రంథాలయ శాఖ పేర్కొంది. అదే విధంగా ప్రజలకు పుస్తకపఠం, గ్రంథాలయాల ప్రయోజనాలను వివరించి, గ్రంథాలయ పునర్వికాస ఉద్యమాన్ని చేపట్టాలని గ్రంథాలయ శాఖ కమిటీ నిర్ణయించింది.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

పీఎం సూర్యఘర్ పథకాన్ని విజయవంతం చేయాలి

- కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ బాలాజీ అన్నారు. కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశపుహాలులో సీపీడీసీఎల్ ఆధ్వర్యంలో పీఎం సూర్యఘర్-ముఫ్త్ బిజిలీ యోజన అమలుపై శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 11 నుంచి జిల్లాలోని 9 ఆదర్శ గ్రామాల్లో పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేయనున్నట్టు తెలిపారు. మచిలీపట్నం మండలం చిన్నాపురం, గూడూరు మండలం ఆర్వీపల్లి, పెడన మండలం నందమూరు, ఉంగుటూరు మండలం ఆత్కూరు, బాపులపాడు మండలం వేలేరు, పెదపారుపూడి మండలం వెంట్రప్రగడ, కంకిపాడు మండలం కేఎస్ఎన్‌పాలెం, కందలంపాడు, చల్లపల్లి మండలం యార్లగడ్డ గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈనెల 30లోగా వెండార్లను ఎంపిక చేయాలన్నారు. మే 1నుంచి 5లోపు లబ్ధిదారులు పత్రాలు సమర్పించి, డాక్యుమెంటేషన్ పూర్తయిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతరం వెండార్లకు లబ్ధిదారులను అనుసంధానం చేయాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకం అమలుకు ఒక్కో ఆదర్శ గ్రామానికి రూ.కోటిని కేంద్రప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాన్ని ఆదర్శగ్రామాల్లోని ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. డీఆర్వో కే చంద్రశేఖరరావు, సీపీడీసీఎల్ ఎస్ఈ సత్యానందం, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పీడీ శివప్రసాద్, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీఈడీ పరీక్షా ఫలితాలు వెల్లడి


మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో 2024-25 విద్యా సంవత్సరం బీయిడీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలను శనివారం వీసీ రాంజీ వెల్లడించారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో మొట్టమొదటిసారిగా ఆన్‌లైన్ విధానంలో జవాబు పత్రాలను మూల్యాకంనం చేసి 20 రోజుల్లో ఫలితాలను విడుదల చేశారు. 1254 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయగా, 1012 మంది ఉత్తీర్ణులై 80.75శాతం నమోదు చేశారు. పునఃమూల్యాంకనానికి మే 6లోగా కళాశాలల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పీ వీరబ్రహ్మాచారి తెలిపారు.

చెరువులో పడి ఐదేళ్ల బాలుడి మృతి



గూడూరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు చెరువులో పడి కమ్మగంటి నవనీత్ అనే ఐదేళ్ల బాలుడు మృతిచెందిన సంఘటన గూడూరు మండలం ఆకుమర్రు గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ కేఎన్‌వీ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కమ్మగంటి శివనాగరాజు, రత్నబాయికి ఇద్దరు కుమారులు. ఇద్దరూ మూత్ర విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు నవనీత్ చెరువులో పడి మృతిచెందాడు. గత ప్రభుత్వంలో చెరువును లోతుగా తవ్వడం వల్లే తన కుమారుడు మృతిచెందాడని శివనాగరాజు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేసినట్టు ఎస్ఐ తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ప్రభుత్వాసుపత్రి వద్ద నవనీత్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీసీ చైర్మన్ పోతన స్వామి, నేతలు పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఆర్ఎంపీ ఆత్మహత్య



మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఒకవైపు అప్పుల బాధ, మరోవైపు భార్యాబిడ్డల నుంచి దూరమవడం, అద్దెలు చెల్లించలేని స్థితిలో ఓ ఆర్ఎంపీ వైద్యుడు ఆత్మహత్య చేసుకున్నాడు. బందరు మండలం మేకావారిపాలెం శివారు నవీన్‌మిట్టల్ కాలనీలో నివసిస్తున్న ఆర్ఎంపీ వైద్యుడు కొమ్మినేని సాయికృష్ణ (55) ఆత్మహత్యకు ముందు సెల్ఫ్ వీడియో విడుదల చేశాడు. ఇది సోషల్ మీడియాలో వైరలైంది. 20 ఏళ్లుగా ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తున్నానని, కుటుంబ కలహాలతోనే ఆత్మహత్య చేసుకుంటున్నానని, భార్యాపిల్లలు తనను వదిలిపెట్టి వెళ్ళిపోయారన్నాడు. అప్పులు, వడ్డీలు చెల్లించలేక, నలుగురిలో తలెత్తుకు తిరగలేకపోతున్నానని, తానెవరికి రుణపడి ఉన్నానో వారికి వచ్చే జన్మలో తీరుస్తానన్నాడు. సుమారు రూ.10లక్షల వరకు అప్పులున్నాయని, తనకు రావల్సిన డబ్బులు రాక అప్పులవాళ్లకు చెల్లించలేకపోతున్నానన్నారు. ఆర్ఎంపీ వైద్యుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూరల్ ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చేపల చెరువులకే తాగునీరు..!

- మోటార్లతో ఇష్టానుసారంగా నీటి మళ్లింపు
- మంచినీటి చెరువులకు అందని నీరు
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామాల ప్రజలు

నందివాడ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో గ్రామాల్లోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు, మంచినీటి చెరువులకు నీరు నింపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5 రోజులుగా దోసపాడు చానల్ ద్వారా నీటిని విడుదల చేసింది. అయితే చేపల చెరువుల యజమానులు మాత్రం ఇష్టారాజ్యంగా రేయింబవళ్లు మోటార్లు పెట్టి తమ చేపల చెరువులు నింపుకుంటున్నారు. దీనిపై అధికారులు పట్టించుకోవటం లేదని కొంతమంది సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుమ్మలపల్లి నుంచి కుదరవల్లి వరకు సుమారు 50 వరకు దోసపాడు కాలువకు అక్రమ తూములున్నా ఏ ఒక్క అధికారి పట్టించుకోకపోవటంతో వచ్చే నీరంతా చేపల చెరువులకే పరిమితమవుతుందని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఒక్క లక్ష్మీనరసింహాపురం తప్ప 22 గ్రామాల్లో ఏ ఒక్క మంచినీటి చెరువకు దోసపాడు చానల్ ద్వారా కాని, చంద్రయ్య కాలువ ద్వారా కానీ నీళ్లు మంచినీటి చెరువులకు, మోటార్లకు కూడా అందటం లేదని గ్రామసర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం మండల ఎంపీడీవో గానీ, మంచినీటి కాలువపై కాపలాగా ఉండేందుకు ఏర్పాటు చేసిన కమిటీ అధికారుల్లో ఏ ఒక్క అధికారి ఈ కాలువలపై కనిపించటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రమైతే చాలు చేపల చెరువుల యజమానులు ఇష్టానుసారంగా మోటార్లతో తోడకాలు నిర్వహిస్తుంటే కాలువ ద్వారా వచ్చే నీరు అడుగంటి మంచినీటి చెరువులకు అందటం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ నందివాడ మండలంపై ప్రత్యేక శ్రద్ధ వహించి మండలంలోని మంచినీటి చెరువులు నింపేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై డీఈ భరత్‌ను వివరణ కోరగా సిబ్బందితో గండ్లు పూడ్చించి మంచినీటి చెరువులు నింపేలా చర్యలు చేపడతామన్నారు.



దోసపాడు కాలువలో అడుగంటిన నీరు

కలుషిత నీటితో కలకలం

- తూములు పెట్టి మరీ పంటకాలువల్లోకి డ్రైనేజీ, మురుగునీరు
- దెబ్బతింటున్న పొలాలు, చేపల, రొయ్యల చెరువులు
- అధికారులే ఇలా చేస్తే ఎలా అంటున్న రైతులు

గుడివాడ రూరల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పంట కాలువల్లోనికి డ్రైనేజీ తూములు ఏర్పాటు చేయటం వల్ల డ్రైనేజీ నీరు మొత్తం పంటకాలువల్లోకి వచ్చి పంట కాలువ నీరు కలుషితమవుతోంది. ఈ నీటిని తాగు, సాగునీరు, చేపల చెరువులకు పెట్టుకోవటంతో అనేక దుష్పరిణామాలు కలుగుతున్నాయి. అధికారులు, నాయకులు నీటిని కలుషితం కాకుండా స్వచ్ఛమైన తాగునీటిని అందించటానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పటమే కానీ ఆచరణలో మాత్రం అమలవటం లేదు. మల్లాయపాలెం ఫ్యాక్టరీల వ్యర్థాల నీరు, కోళ్ల వ్యర్థాలు, డ్రైనేజీ నీరు, పొలంలోని మురుగునీరు, మల్లాయిపాలెం గ్రామస్థులు వాడిన మురుగునీరు, డ్రైనేజీ నీరంతా మోటూరు వంతెన వద్ద మోటూరు పంట కాలువలోకి అధికారికంగా తూము వేసి వదులుతున్నారు. దొండపాడు - చిలకమూడి వద్ద పంట కాలువకు కట్టిన కాంక్రీటు గోడను కట్టి కొంతమంది మురుగు కాలువ నీరు మొత్తం దొండపాడు పంట కాలువలోకి వదులుతున్నారు. పక్కనే మురుగు కాలువ ఉండటం, గుడివాడ మురుగు కాలువ, దగ్గరల్లోని చేపల చెరువుల నీటిని కొంతమంది రైతులు గుడివాడలోని మురుగునీరంతా పొలాల్లోకి వెళ్తాయనే ఉద్దేశంతో గోడను బద్దలు కొట్టి దొండపాడు పంట కాలువలోకి వదులుతున్నారు. భారీ వర్షాలు వస్తే గుడివాడలోని మురుగు నీరు ఈ పంటకాలువలోకి వెళ్లిపోతుంది. దీంతో సాగు, తాగునీరు కలుషితమవుతోంది. ఈ నీటిని తాగటం వల్ల గ్రామస్థులకు టైఫాయిడ్, ఇతర జబ్బులు వస్తున్నాయి. ఇదే నీరు సాగుకు వాడటంతో వేలాది మంది పంట పొలాల రైతులు చేపలు, రొయ్యల చెరువులు రైతులు నష్టపోతున్నారు. ఇంత అనర్థం జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవటం లేదు.



మోటూరు పంట కాలువలోకి అధికారికంగా డ్రైనేజీ తూము ఏర్పాటు

పోలీసులకు ల్యాప్‌టాప్‌ల బహూకరణ



విజయవాడ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద పోలీసు కమిషనరేట్ పరిధిలోని అధికారులకు, సిబ్బందికి కంట్రోల్ ఎస్ డేటా సెంటర్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజిమెంట్ కౌన్సిల్ ల్యాప్‌టాప్‌లను అందజేశాయి. విజయవాడలోని పోలీసు కమిషనర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఏఎస్ఐ, హెచ్‌సీ, పీసీలకు మొత్తం 50 ల్యాప్‌టాప్‌లను అందజేశారు. కార్యక్రమంలో పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ డైరెక్టర్ రాజీవ్ కుమార్ త్రివేది(మాజీ డీజీపీ), తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కౌన్సిల్ చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు అనూహ్య స్పందన

- జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కలెక్టరేట్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహించిన బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని దాదాపు 200 మందికి పైగా తమ ఎంట్రీలను పంపారని, ఔత్సాహికులకు మరో అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఎంట్రీలకు మే 10న చివరితేదీగా నిర్ధారించినట్టు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీల నిర్వహణపై శనివారం కలెక్టర్ లక్ష్మీశ పత్రికా ప్రకటన విడుదల చేశారు. చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచేలా నగరంపై ఉన్న ఆసక్తిని, ఆలోచనలను ప్రతిబింబించేలా టైటిల్, ట్యాగ్‌లైన్‌లను సూచించాలని, ఎంట్రీలను ఈ-మెయిల్‌లో పంపాలని మరోసారి కోరుతున్నామన్నారు. బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్‌ను బ్రాండ్‌వీజేఏ కాంప్.కలెక్టర్‌ఎన్‌టీఆర్‌డిస్ట్రిక్ట్‌ఎట్‌దిరేట్‌ఆఫ్‌జీమెయిల్.కామ్ మెయిల్ ఐడీకి పంపాలన్నారు. అలాగే పంపిన వారి పేరు, చిరునామా, మొబైల్ నెంబర్ తెలపాలన్నారు. విజేతలకు ప్రశంసాపత్రం, బహుమతులతో పాటు వారికి సముచిత గుర్తింపు కల్పిస్తామన్నారు. పోటీల్లో పాల్గొని ఎంట్రీలు పంపిన ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.



గిన్నిస్‌బుక్ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేస్తున్న తాతయ్య

పేట వాసులకు గిన్నిస్ బుక్ సర్టిఫికెట్లు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సామూహికంగా సరళీస్వరాలను కీబోర్డులో పలికించటం ద్వారా నలుగురు జగ్గయ్యపేట వాసులకు గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేట్లను అందుకున్నారు. విజయవాడకు చెందిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలో పట్టణంలో జలవనరుల శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి ఎం.విజయ వర్ధన్ భార్య స్రవంతి, కుమార్తెలు అగస్త్యా, మేధా ఆజాలియా, చెరుకూరి వారి వీధికి చెందిన రోజా మాధురి గంట కాలపరిమితిలో లయబద్ధంగా సరళీ స్వరాలను కీబోర్డులో పలికించి అప్‌లోడ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి 1090 మంది అప్‌లోడ్ చేయగా 1046 మంది అర్హత సాధించి గిన్నిస్‌బుక్‌లో చోటు సాధించారు. ఈ నలుగురికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పార్టిసిపేషన్ సర్టిఫికేట్లను అందజేసింది. శనివారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య దంపతులు అభినందించారు.

ఏఎన్ఎంలకు పదోన్నతులపై హర్షం

కలెక్టరేట్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు సచివాలయాల్లో వైద్యారోగ్య శాఖ విభాగం విధులు నిర్వహిస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎంలకు ఏఎన్ఎంలుగా పదోన్నతులు కల్పించిన వైద్యారోగ్యశాఖ అధికారులకు ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు సంఘం నేతలు డి.సత్యనారాయణరెడ్డి, పి.రమేష్ తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయంలో సేవలందిస్తున్న ఏఎన్ఎంలకు పదోన్నతులు కల్పించాలని ఎన్‌జీవో నేతలు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. ఈ నేపథ్యంలో శనివారం 270 మంది వైద్యారోగ్య శాఖ ఉద్యోగులకు ఏఎన్ఎంలుగా పదోన్నతి లభించింది. తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి వేగవంతమైన చర్యలు తీసుకొన్న ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శర్మిష్టను మచిలీపట్నంలోని జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఎన్జీవో సంఘం నేతలు జి.రామకృష్ణ, సీవీఆర్ ప్రసాద్, ఎ.శ్రీనివాస్, ఎ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నూతన సంస్కరణలకు పోప్ ఫ్రాన్సిస్ శ్రీకారం

- బిషప్ జోసఫ్ రాజారావు సందేశం

బెంజిసర్కిల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): విశ్వశాంతిదూత, జగద్గురువులు, పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ కతోలిక శ్రీసభలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని విజయవాడ కేథలిక డయోసిస్ బిషప్ మోస్ట్ రెవ. డాక్టర్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. దివంగత పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ సేవలను కొనియాడుతూ శనివారం ఉదయం బెంజిసర్కిల్‌లోని సెయింట్ పాల్స్ కథెడ్రల్‌లో విజయవాడ కేథలిక డయోసిస్ ఆధ్వర్యంలో పోప్ ఫ్రాన్సిస్ కడసారి నివాళులర్పిస్తూ అంతిమ దివ్యపూజాబలి సమర్పణ జరిగింది. తొలుత పవిత్ర పూజాపీఠంపై దివంగత పోప్ ఫ్రాన్సిస్ చిత్రపటానికి బిషప్ రాజారావు, మోన్సిగ్నోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, వికార్ జనరల్ రెవ. ఫాదర్ మెశపాం గాబ్రియేలు, లయోల కళాశాల రెక్టార్ ఫాదర్ పుదోటి రాయప్పజాన్ తదితర గురువులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. పోప్ సేవలను బిషప్ కొనియాడుతూ సందేశమిచ్చారు. కేథలిక్ డయోసిస్ ప్రొక్రెయిటర్ ఫాదర్ బి. ఆనందబాబు, గుణదల పుణ్యక్షేత్రం రెక్టార్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు, ఫాదర్‌లు కొలకాని మరియన్న, తోట సునీల్‌రాజు, చిన్నప్ప, తోమస్, వినోద్, గురువులు, కన్యాస్త్రీలు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



బెంజిసర్కిల్‌లోని సెయింట్ పాల్స్ కథెడ్రల్‌లో దివంగత పోప్ ఫ్రాన్సిస్ చిత్రపటం వద్ద పూలతో కడసారి నివాళులు అర్పిస్తున్న బిషప్ జోసఫ్ రాజారావు

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 425

ఉపాధి కూలీలకు వేసవి అలవెన్సులు ఇవ్వాలి

కూచిపూడి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి) : ఉపాధి కూలీలకు దినసరి వేతనంతోపాటు, వేసవి అలవెన్సులు కలిపి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. చినముత్తేవి గ్రామంలో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించాలని, 200 రోజుల పనిదినాలు కల్పించాలని, రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.



కూలీల సమస్యలు తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు



నిత్యావసరాలు అందిస్తున్న తహసీల్దార్ వై.రంగారావు, టీడీపీ నేత విశ్వేశ్వరరావు

ఆర్థికసాయం

పెదపారుపూడి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): జమీదింటకుర్రు గ్రామంలో గుడివాక వెంకట సుబ్బమ్మ ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదం దగ్ధమైంది. సర్వం కోల్పోయిన ఆ కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దృష్టికి టీడీపీ గ్రామ నేత నూతక్కి విశ్వేశ్వరరావు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాలతో శనివారం తహసీల్దార్ వై.రంగారావు, విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో బాధితురాలికి రూ.10 వేలు, నిత్యావసర సరుకులు, 25 కేజీల బియ్యం అందజేశారు.

వితంతు పింఛన్లకు దరఖాస్తు చేసుకోండి

పామర్రు, ఏప్రిల్ (ఆంధ్రజ్యోతి): సామాజిక భద్రత పింఛన్ అందుకుంటున్న భర్త చనిపోతే ఆ పింఛన్‌ను భార్యకు బదలాయిస్తామని, అర్హులు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కె.జ్యోతి సూచించారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. 2023 డిసెంబరు నుంచి 2024 అక్టోబరు మధ్య కాలంలో పింఛన్ పొందుతూ చనిపోయిన భర్తల పింఛన్‌ను భార్యలకు ఇస్తామని ఆమె పేర్కొన్నారు.

పేదల ఇళ్ల స్థలాలకు దరఖాస్తు చేసుకోవాలి

పమిడిముక్కల/గుడ్లవల్లేరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): అందరికీ గృహం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలు స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పమిడిముక్కల తహసీల్దార్ నవీన్‌కుమార్, గుడ్లవల్లేరు తహసీల్దార్ లోకరాజు వేర్వేరు ప్రకటనల్లో సూచించారు. అర్హత కలిగిన వారు గ్రామసచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వారు పేర్కొన్నారు. గ్రామాల్లో ఇల్లులేని పేదలకు ప్రభుత్వం 3 సెంట్ల స్థలం ఇస్తుందని వారు తెలిపారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత: సీడీపీవో

తోట్లవల్లూరు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బాలికల సంరక్షణ అందరి బాధ్యతని ఐసీడీఎస్ సీడీపీవో వి.భానుశ్రీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కిశోర బాలికల రక్షణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కిశోర బాలికల అక్రమ రవాణా, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించడం, ఆత్మ రక్షణ అంశాలపై ఆమె వివరించారు. బాలికలకు, తల్లిదండ్రులకు వీటిపై అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలో మే 2 నుంచి జూన్ 10వ తేదీ వరకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడీ కార్యకర్తలు, వీవోఏలు కలిసి సదస్సులు నిర్వహించాలని భానుశ్రీ సూచించారు. ఎంపీడీవో రవికాంత్, వెలుగు ఏపీఎం సాంబశివరావు, పీహెచ్ఎన్ పద్మావతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎస్.విజయకుమారి, జె.సుజాత, కె.నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ

పమిడిముక్కల/ పామర్రు ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పమిడిముక్కల శాఖా గ్రంథాలయంలో ఈ నెల 28 నుంచి జూన్ 6 వరకు విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయ అధికారి సాలర్‌షరీఫ్ తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటలవరకు నిర్వహించే శిక్షణతరగతుల్లో కథలు పుస్తకాలు చదివించడం, కథలు చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లీషు, డ్రాయింగ్, చెస్ నేర్పిస్తామన్నారు.

గ్రంథాలయాల్లో ఈ నెల 28 నుంచి జూన్ ఆరో తేదీ వరకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ద్వితీయశ్రేణి గ్రంథాలయాధికారి ఎం.ఝాన్సీ రాణి సూచించారు. శనివారం పామర్రు గ్రంథాలయంలో ఆమె మట్లాడారు. ● జమీగోల్వేపల్లి గ్రంథాలయంలో చిన్నారులకు వేసవి శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు గ్రంథపాలకుడు వీరంకి సురేష్ తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరిస్తా

● డీఎస్పీ ధీరజ్ వినీల్‌తో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్పష్టంచేశారు. శనివారం రాజేంద్రనగర్‌లోని స్వగృహంలో ఎమ్మెల్యేను డీఎస్పీ ధీరజ్ వినీల్ మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై ఇద్దరూ చర్చించుకున్నారు. ఆర్వోబీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలో రైల్వేగేట్లు మూసివేయనున్నారని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అసాంఘిక శక్తులను అణిచివేయాలని సూచించారు.



ఎమ్మెల్యే వెనిగండ్లను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ ధీరజ్ వినీల్

బేతవోలులో కాలినడకన పర్యటన

28వ వార్డు బేతవోలులో మీకోసం మీ వెనిగండ్ల ఉదయపు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కాలినడకన వార్డులో పర్యటించారు. తాగునీరు, డ్రెయినేజీ, రహదారుల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రహదారుల నిర్మాణానికి అనుమతులు వచ్చాయని, త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. తాగునీరు. డ్రెయినేజీ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరానగర్‌కాలనీ, న్యూఇందిరానగర్ కాలనీ, వాంబే కాలనీ, విజయవాడ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, మున్సిపల్ ఏఈ షేక్ రఫీ, టీడీపీ నాయకులు పులవర్తి డేవిడ్, రెడ్డి అప్పారావు, లంకపల్లి ప్రియనాథుడు, రంగారావు, రఫీ, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నెహ్రూచౌక్‌లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయండి

నెహ్రూచౌక్‌లో బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రామును దళిత సంఘాల నాయకులు కోరారు. శనివారం ప్రజావేదికలో ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం అందజేశారు. విగ్రహ ఏర్పాటుకు సహాయ, సహకారాలను అందిస్తానని వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, దళిత సంఘాల నాయకులు పొంగులేటి జయరాజు, దారం కరుణాకర్, తంటేపూడి అనీల్, విల్సన్, రామచంద్రరావు(చిన్నా) పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ప్రారంభం

గుడివాడ రూరల్ : మండలం ప్రజల దాహార్తిని తీర్చేందుకు మాజీ ఎంపీపీ గుత్తా శివరామకృష్ణ వాటర్ ట్యాంక్‌ను ఉచితంగా ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం బొమ్ములూరులో గుత్తా శివరామకృష్ణ సమకూర్చిన వాటర్ ట్యాంకర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. యలమంచిలి జగన్మోహనరావు, యార్లగడ్డ రవి, సమ్మెట బ్రహ్మజీ, గడ్డం ప్రకాష్‌దాస్ పాల్గొన్నారు.

తాగునీటిసమస్య తలెత్తకుండా చూడండి

నందివాడ : వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశించారు. శనివారం దోసపాడు చానల్‌ను ఆయన పరిశీలించారు. ఎండల తీవ్రత పెరుగుతోందని, గ్రామాల్లో మంచినీటి చెరువులు నింపాలని ఆదేశించారు. దోసపాడు చానల్ ద్వారా తాగునీటి అవసరాలకు విడుదల చేసిన నీటిని మండలంలోని అన్ని పంచాయతీ చెరువుల్లో పూర్తిగా నింపాలని ఆదేశించారు. జనార్దనపురం రెగ్యులేటర్ నుంచి లక్ష్మీనరసింహాపురం వరకు అధికారులతో కలిసి దోసపాడు చానల్ వెంట ఆయన పర్యటించారు. దోసపాడు చానల్ వెంబడి గ్రామాల్లో సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీటి నిల్వలను ఎమ్మెల్యేకు అధికారులు వివరించారు. తుమ్మలపల్లిలో పశువుల కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టెను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇరిగేషన్ డీఈ భరత్, ఏఈ పవన్, ఎంపీడీవో మల్లీశ్వరి, ఈవోపీఆర్డీ అమీర్ మీర్జా బాషా, గుడివాడ మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవి, నీటి సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



మర్యాదపూర్వక కలయిక

నూతన కమిషనర్‌ను కలిసిన శ్రీకృష్ణ యాదవసేవా సంఘం సభ్యులు

గుడివాడ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సింహాద్రి మనోహర్‌ను శనివారం ఆయన చాంబర్‌లో శ్రీకృష్ణ యాదవ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్‌ను వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీర్ల వెంకటేశ్వరరావు, హరిబాబు, తాతారావు, రామారావు పాల్గొన్నారు.



నియామకపత్రాలను అందుకుంటున్న మరియబాబు

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా మరియబాబు

గుడివాడ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): బహుజన సమాజ్ పార్టీ గుడివాడ నియోజకవర్గ అధ్యక్షుడిగా ముప్పూరి మరియబాబు నియమితులయ్యారు. శనివారం ఎన్జీవోస్ హోంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవకంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ముత్యాల బాలు, ప్రధాన కార్యదర్శిగా గుడివాడ మధు, కార్యదర్శి మాతంగి రవిబాబు, పట్టణ అధ్యక్షుడిగా కడియం గురవయ్య, ప్రధాన కార్యదర్శిగా పల్లపు దుర్గారావు, ఉపాధ్యక్షుడిగా రావూని అమర్‌నాథ్, కార్యదర్శిగా ఇందుపల్లి ఏసు, కోశాధికారిగా గూడిపె సాంబశివరావు, నియోజకవర్గ కన్వీనర్లుగా మన్నేపల్లి నాగేశ్వరరావు, తాడంకి నిరీక్షణరావు, నందివాడ మండల అధ్యక్షుడిగా కడియం జాషువాను ఎన్నుకున్నారు.

సమగ్ర సస్యరక్షణ చర్యలతో

వంగలో అధిక దిగుబడులు

కూచిపూడి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): సమగ్ర సస్యరక్షణ చర్యలతో వంగ పంటలో అధిక దిగుబడులు పొందవచ్చని శాస్త్రవేత్తల బృందం శనివారం రైతులకు అవగాహన కల్పించింది. మండల పరిధిలోని వేములమడలో వంగ తోటలను బృందం పరిశీలించింది. రైతులకు పలు సూచనలు చేసింది. కాయ, కాండం తొలుచు పురుగు, రసం పీల్చే పురుగు పంటను ఆశిస్తే ఏ సస్యరక్షణ చర్యలు చేపట్టాలో వివరించింది. వేపనూనె పిచికారీ చేయాలని, నీటి తడులు పెట్టి, ఎరువులు వేసుకోవాలని సూచించింది. తెగులు, పురుగు ఆశించిన కాయలను ఏరివేసి తగలబెట్టాలని, లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని వివరించింది. జిల్లా వనరుల కేంద్రం డీడీఏ జ్యోతిరమణి, శాస్త్రవేత్తలు డాక్టర్ రేవతి, డాక్టర్ వి.మంజువాణి, ఏవోలు శ్రీనివాస్, పద్మజ, ఉద్యానవన శాఖాధికారి జె.కీర్తిదేవ్, రైతులు వెంకటేశ్వరరావు, సుధీర్ పాల్గొన్నారు.



వంగతోటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

ఎస్ఆర్‌జీఈసీకి ఇన్నోవేషన్ అవార్డు

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల(ఎస్ఆర్‌జీఈసీ)కు ఇన్నోవేషన్ అవార్డు-2025 లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్ తెలిపారు. వరల్డ్ ఇంటెలెక్చువల్ ప్రోపర్టీ డేను పురస్కరించుకుని 'రుస 2.0' పేరుతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం శనివారం నిర్వహించిన కార్యక్రమంలో తమ కళాశాలకు ఈ పురస్కారం దక్కిందన్నారు. తమ విద్యార్థులు రొయ్యల పెంపకానికి చెరువు సాగుబడికి ఉపయోగపడే సాధనాన్ని సమకూర్చడం ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకు రావచ్చనే ప్రాజెక్టును ప్రదర్శించి, ఈ అవార్డును కైవశం చేసుకొన్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రాజెక్టు రూపకల్పనకు శాస్త్రీయ సలహాదారుడిగా డాక్టర్ బి.రమేష్ బాబు, మెంటార్‌గా డాక్టర్ కె.అశోక్‌రెడ్డి వ్యవహరించారన్నారు. ప్రిన్సిపాల్ కరుణకుమార్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కోదండరామారావు, డాక్టర్ ఎంఆర్‌సీహెచ్ శాస్త్రి, యాజమాన్య సలహాదారు డాక్టర్ పొట్లూరి రవీంద్రబాబు, డైరెక్టర్లు జీవీఎస్ఎన్ఆర్వీ ప్రసాద్, ఎం.కామరాజు అభినందించారు.

కొండాలమ్మ సేవలో డీఎస్పీ ధీరజ్ వినీల్

వేమవరంలో కొండాలమ్మ అమ్మవారిని గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ తన మిత్రులతో కలిసి శనివారం రాత్రి దర్శించుకున్నారు. వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఈవో ఎ.కొండలరావు ఆహ్వానం పలికారు. అమ్మవారి దర్శనం, పూజల అనంతరం సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆయన అందజేశారు.

అనుమతి లేని మట్టి తవ్వకాలపై దృష్టి పెట్టాలి

కూచిపూడి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మొవ్వ మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు చేయనీయొద్దని వీఆర్వోలను తహసీల్దార్ మస్తాన్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో వీఆర్వోలు మట్టి తవ్వకాలపై దృష్టి పెట్టి సకాలంలో సమాచారం అందించాలని సూచించారు. అనుమతులు తీసుకొని మట్టి తవ్వకాలు ప్రారంభించినా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే జరపాలని, రాత్రి వేళల్లో తవ్వకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భట్లపెనుమర్రులో నిర్వహించే రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించి సహకరించేలా చూడాలని వీఆర్వోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఎ.విజయదుర్గ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ మస్తాన్

ఉగ్రదాడి మృతులకు ఘన నివాళి

గుడివాడ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని జనసేన నాయకుడు కొయిలాపు రాము ఆధ్వర్యంలో శనివారం నెహ్రూచౌక్ సెంటర్‌లో సంతాప సభ నిర్వహించారు. కూటమి నాయకులు మృతుల చిత్రపటాలకు నివాళులర్పించారు. నాయకులు పంద్రాజు సాంబశివరావు, పంచకర్ల అమర్, గోకరకొండ బలరాం, అంగడాల సతీష్, యర్రపోతు అర్జున్, పెద్దికిషోర్, కుప్పాల మహేష్, కొట్టే శివ తదితరులు పాల్గొన్నారు.

● కార్మికనగర్ మస్జిద్-ఏ-మొహమ్మదీయ కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రదాడిని ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు, నల్లజెండాలతో శాంతి ర్యాలీ నిర్వహించారు. కమిటీ సభ్యుడు అమీర్‌బాషా పాల్గొన్నారు. ● ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నెహ్రూచౌక్ సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి, నాయకులు టి.లక్ష్మణరావు, పి.రజిని, రేపాని కొండ, అనూష, నీలం మురళీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



నెహ్రూచౌక్‌లో జనసేన సంతాప సభ





నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న కార్మికనగర్ మసీదు కమిటీ సభ్యులు.. కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న సీపీఎం నాయకులు

గుడ్లవల్లేరు టీమ్‌కు ట్రోఫీ

గుడ్లవల్లేరు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుడివాడలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన గుడ్లవల్లేరు మండల పంచాయతీరాజ్ ఉద్యోగుల జట్టు శనివారం మచిలీపట్నం జిల్లా పరిషత్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డీకే బాలాజీ నుంచి ట్రోఫీ అందుకుంది. ఎంపీడీవో విజయసారథి, వడ్లమన్నాడు పంచాయతీ సెక్రటరీ వెంకటరమణ, సెక్రటరీలు రాజేష్, ఎలీషారావు పాల్గొన్నారు.



కలెక్టర్ బాలాజీ నుంచి ట్రోఫీని అందుకుంటున్న గుడ్లవల్లేరు పంచాయతీరాజ్ ఉద్యోగుల టీమ్

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 425

పాలిసెట్ పరీక్షకు అవనిగడ్డలో రెండు సెంటర్లు

అవనిగడ్డ, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఈనెల 30న నిర్వహించే పాలిసెట్ -2025 పరీక్షకు అవనిగడ్డలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పాలిసెట్ కో-ఆర్డినేటర్, దివిసీమ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టీజే సత్య ప్రసాద్ తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులందరూ వారి హాల్ టిక్కెట్ తీసుకుని గంట ముందు పరీక్షా కేంద్రానికి రావాలన్నారు. పాలిసెట్ దరఖాస్తు చేసి, ఫీజు చెల్లింపు జరగని వారు 29వ తేదీ సాయంత్రం కల్లా దివిసీమ పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 99123 42105, 94906 62454కు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

• మత్స్యకార భరోసాను రూ.20 వేలకు పెంచింది ప్రభుత్వం
• చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్


మత్స్యకారులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు

నాగాయలంక, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజులపాటు సముద్రంలో చేపల వేట నిషేధిత కాలంలో మత్స్యకారులకిచ్చే భరోసా భృతిని రూ.10 వేలు నుంచి రూ.20 వేలకు పెంచిందని ఆయన అన్నారు. నాగాయలంక పుష్కరఘాట్ ప్రాంగణంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శనివారం నాగాయలంక, కోడూరు మండలాల్లోని 1,164 బోట్లకు చెందిన 6,515 మంది లబ్ధిదారులకు 13 కోట్ల 3 లక్షల రూపాయాల మత్స్యకార భరోసా భృతి చెక్కులను అధికారులు, మత్స్యకార సంఘాల నేతలతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వారి ఖాతాల్లోకి నేరుగా నగదు జమ అయ్యాయని తెలిపారు. మత్స్యశాఖ జేడీ కె.నాగరాజు మాట్లాడుతూ వేట నిషేధిత కాలంలో జాలర్లు వేట చేయొద్దని సూచించారు. మత్స్యకార సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన పథకాలను అవనిగడ్డ మత్స్యశాఖ ఏడీ ఆర్.ప్రతిభ వివరించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, లకనం నాగాంజనేయులు, కొల్లూరు వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రామ్, దేవనబోయిన వెంకటేశ్వరరావు, మండవ బాలవర్థిరావు, కైతేపల్లి అంకాలు, బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు, మెండు లక్ష్మణరావు, తలశిల స్వర్ణలత, యాసం చిట్టిబాబు, తహసీల్దార్ ఎం.హరినాథ్ పాల్గొన్నారు.


క్రికెట్ పోటీల విజేత గుడ్లవల్లేరు పంచాయతీరాజ్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ

క్రీడలతో మానసిక వికాసం, దేహ దారుఢ్యం

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక వికాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో తొలిసారిగా పంచాయతీ రాజ్ ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించడం ముదావహమన్నారు. వివిధ పోటీల్లో విజేతలైన పంచాయతీరాజ్ ఉద్యోగులకు ఆయన బహుమతులు, రోలింగ్ షీల్డ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి అరుణ, క్రీడలు, సాంస్కృతిక విభాగాల కన్వీనర్లు బొమ్మా శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగులు ప్రదర్శించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ఇందుపల్లి హైస్కూల్ విద్యార్థులకు అభినందన


విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందిస్తున్న కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఉంగుటూరు మండలం ఇందుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివి చదివి, పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన అన్నదమ్ములను కలెక్టర్ బాలాజీ తన చాంబరులో శనివారం అభినందించారు. దుబ్బాకుల దుర్గ యశ్వంత్ 591 మార్కులు, దుబ్బాకుల వీరవెంకటనాగేంద్ర 589మార్కులు సాధించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నరసింహారావు, నాగదుర్గ, హెచ్‌ఎం సీతారామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇద్దరు విద్యార్థులకు స్మార్ట్‌వాచ్‌లను కలెక్టర్ అందజేశారు. డీఈవో పీవీజే రామారావు పాల్గొన్నారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న పశుసంవర్ధక శాఖ సంచాలకుడు దామోదర్‌నాయుడు తదితరులు

ఆధునిక పద్ధతుల్లో పశుపోషణ చేయండి

• సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోండి
• పాడిరైతులకు పశుసంవర్ధక శాఖ సంచాలకుడు దామోదర్‌నాయుడు సూచన

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పశుపోషణలో వినియోగించాలని పశువుల పెంపకందారులకు పశుసంవర్ధక శాఖ సంచాలకుడు డి.దామోదర్‌నాయుడు సూచించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ కల్యాణ మండపంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. పెయ్య దూడల ఉత్పత్తికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు. రాష్ట్రంలో పశువుల అభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించిందన్నారు. వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు 10 వేల నీటితొట్లెలు పంపిణీ చేశామన్నారు. పశువుల సంఖ్య పెరిగేందుకు ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్స్ వినియోగించాలన్నారు. పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి ఎస్‌సీహెచ్ నరసింహులు, ఉపసంచాలకుడు డాక్టర్ బి.గోపీచంద్, డాక్టర్ నాగభూషణం, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సుధాకరరావు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ గోపాలకృష్ణ, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు. పశువైద్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన డాక్టర్ సుధాకర్, డాక్టర్ సుధీర్, రాజీవ్, వెంకట్రావు, విజయ్, అల్తాఫ్, దీపక్, మనోజ్‌లకు దామోదర్‌నాయుడు బహుమతులు అందించారు. ప్రత్యేక సావనీర్‌ను ఆవిష్కరించారు. ప్లాస్టిక్ సంచులను నిషేధించాలంటూ నార సంచులను పంపిణీ చేశారు.

ముగిసిన ఉరుసు మహోత్సవాలు


మహోత్సవాల్లో నిర్వహిస్తున్న ఖవ్వాలీ

గూడూరు, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పఠాన్‌పేటలోని హజ్రత్ నిర్గన్‌షా ఔలియా బాబా దర్గా ఉరుసు మహోత్సవాలు శనివారం వైభవంగా ముగిశాయి. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా దర్గా కమిటీ ప్రెసిడెంట్ ఎండీ యాసిన్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. మైసూరుకు చెందిన రాబియాచిష్తి, ఢిల్లీకి చెం దిన సరఫంరాజ్ అలీ నబ్రిల మధ్య ఖవ్వాలి కార్యక్రమం హోరాహోరీగా జరిగింది. వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. పెడన సీఐ నాగేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై కేఎన్‌వీ సత్యనారాయణ బందోబస్తు నిర్వహించారు.

పేకాట శిబిరంపై దాడి..ఐదుగురి అరెస్టు

మోపిదేవి, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పెదప్రోలు పంచాయతీ శివారు కప్తానుపాలెంలో శనివారం సాయంత్రం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. రూ.4600 స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ విద్యశ్రీకి వచ్చిన సమాచారం మేరకు ప్రత్యేక బృందం డ్రోన్ సాయంతో కప్తానుపాలెంలో పేకాట శిబిరాన్ని గుర్తించిందని ఎస్సై వై.వి.సత్యనారాయణ తెలిపారు. మెరుపు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారని, వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

మృతుడి శరీరం, నేత్రాల దానం


తలశిల శివయ్య(ఫైల్)

నాగాయలంక, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): 7వ వార్డులో ఉంటున్న తలశిల శివయ్య (59) శుక్రవారం రాత్రి స్వగృహంలో అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కళ్లను ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి, దేహాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలకి దానం ఇచ్చినట్లు సుదర్శి మానవతా సేవా సంస్థ నిర్వాహకుడు తలశిల రఘుశేఖర్ తెలిపారు.

29 నుంచి ఉచిత కంప్యూటర్ శిక్షణ

పెడన, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి పెడనలో ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉస్మాన్‌బాషా తెలిపారు. వివరాల కోసం 9248807494 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మంగినపూడి బీచ్‌లో హెచ్చరిక బోర్డులు



మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మంగినపూడి బీచ్‌లో కొన్ని ప్రాంతాలు సముద్రపు ఆటుపోట్ల కారణంగా కోతకు గురయ్యాయి. ఆ ప్రాంతాల్లో సముద్ర స్నానానికి వెళ్లొద్దని రూరల్, మెరైన్ పోలీసులు హెచ్చరిక బోర్డులు జారీ చేశారు. మంగినపూడి బీచ్ వద్ద ఉన్న ఔట్‌పోస్టులోని పోలీసులు పహారా కాస్తున్నారు. లోతట్టు ప్రాంతానికి వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 78 మందికి ఉద్యోగాలు


వివరాలు వెల్లడిస్తున్న కేయూ వీసీ కూన రాంజీ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కృష్ణా విశ్వవిద్యాలయంలో శనివారం ఎంఎస్ఎన్ ల్యాబ్స్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 78 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. యూనివర్సిటీలో రవీంద్రనాథ్‌టాగూర్ సెమినార్ హాలులో నిర్వహించిన ఈ ఎంపికల్లో 106 మంది పాల్గొన్నారు. వీరిలో ఫార్మసీ విద్యార్థులు 27, కెమిస్ట్రీ విద్యార్థులు 51 మంది ఎంపికయ్యారు. వీరిలో ఏడుగురు నోబుల్ కళాశాలకు చెందిన వారున్నారు. ప్రతిభ గల విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు పొందే అవకాశాలు కల్పిస్తున్నామని ఉపకులపతి కె. రాంజీ తెలిపారు. డీన్ వైకె.సుందరకృష్ణ, ప్లేస్‌మెంట్ విభాగం సమన్వయకర్త ఎన్.కిషోర్, రిజిస్ట్రార్ ఎన్.ఉష, ఎంఎస్ఎన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం


సుభానికి నగదు అందజేస్తున్న జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): టెంపుల్ కాలనీకి చెందిన తాపీ కార్మికుడు మహమ్మద్ సుభాని కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుండడంతో వైద్య ఖర్చుల కోసం ఎన్ఆర్ఐ చలమలశెట్టి బాలాజీ రూ.35,000 పంపారు. శనివారం సుభానీకి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ నగదును అందజేశారు. మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుకుమార్, గడ్డం రాజు, రామినాయుడు, ఉడుముల బుజ్జి, వడ్డి చిరంజీవి, చలమలశెట్టి రమేష్ పాల్గొన్నారు.

మద్యపానంతో అనేక అనర్థాలు


అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ఆస్పత్రుల అధికారి శేషుకుమార్

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మద్యం అతిగా తాగితే ఆరోగ్యం పూర్తిగా క్షీణిస్తుందని జిల్లా ఆస్పత్రుల అధికారి శేషుకుమార్ అన్నారు. శనివారం ఎక్సైజ్ శాఖ కేర్ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాలనీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మద్యానికి పూర్తిగా బానిసైన వారికి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలోని డీ అడిక్షన్ వార్డులో కౌన్సెలింగ్ ఇస్తున్నామన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ గంగాధరరావు, డీవైఈవో శేఖర్‌సింగ్, సామాజిక కార్యకర్త కరెడ్ల సుశీల, ఫాదర్ జయరాజు తదితరులు ప్రసంగించారు.

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

అవనిగడ్డ రూరల్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం అశ్వారావుపాలెంలో జడ్పీ హైస్కూలుగా అప్‌గ్రేడ్ అయిన ఎంపీయూపీ స్కూల్ 83వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం ప్రకారం 60 మంది విద్యార్థులు ఉంటే జడ్పీ హైస్కూల్ మంజూరు చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో 83 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ పాఠశాల ప్రజాప్రతినిధుల, గ్రామస్థుల కృషితో హైస్కూలుగా మారేందుకు అనుమతి వచ్చిందన్నారు. పాఠశాల క్రీడా ప్రాంగణ కొనుగోలు నిమిత్తం సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ రూ.1,01,116 విరాళం ప్రకటించారు. పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, ఎంఈవో ఎన్.శివశంకర్, ఎంపీటీసీ సభ్యులు కటికల వసంత్, బొప్పన భాను, ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, ఎస్ఎంసీ చైర్మన్ కటికల బాలాజీ, హెచ్ఎం రవికిరణ్, గుడిసేవ విష్ణుప్రసాద్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సహకార సంవత్సరంలో భాగంగా శనివారం బందరు మండలం చిన్నాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవా శిబిరం నిర్వహించారు. అతిథిగా విచ్చేసిన మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడారు. సహకార సంఘాలు రైతులకు రుణాలివ్వడంతో పాటు వైద్యసేవలు కూడా అందించడం ముదావహమన్నారు. సహకార శాఖా మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలతో సహకార సంఘాలను పటిష్టపరుస్తున్నామని సభాధ్యక్షుడు, మచిలీపట్నం డిప్యూటీ రిజిస్ట్రార్ పి.రాము అన్నారు. ఈ వైద్య శిబిరంలో రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తుల వారు, చిరు వ్యాపారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పి.ఫణికృష్ణ, కె. నాంచారయ్య, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.


ఉగ్రదాడిని నిరసిస్తూ పెడన, నాగాయలంకలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ఉగ్రదాడికి వ్యతిరేకంగా శాంతి ర్యాలీలు

పెడన/నాగాయలంక, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి వ్యతిరేకంగా ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో శనివారం పెడనలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి నేతృత్వం వహించిన అఖిలభారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కొల్లూరి చిన్నా మాట్లాడారు. పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. చిట్టూరి పశుపతి, కొమ్మూరి విజయదుర్గ, మామిడి సావిత్రి, వల్లూరి పద్మ, జవ్వాజి నాగరాజు, కొల్లూరి రాధాకృష్ణగుప్తా తదితరులు పాల్గొన్నారు. ఉగ్రదాడికి నిరసనగా శనివారం రాత్రి నాగాయలంక సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం, సేవాదళ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. మృతులకు నివాళులు అర్పించి, ఉగ్రవాదుల దాడిని నేతలు ఖండించారు. చిట్టా సాంబశివరావు, శివ నాగేశ్వరరావు, వీరఅన్నపూర్ణయ్య, చిట్టా శేఖర్‌తోపాటు సామాజిక కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు

దేశాన్ని కాపాడమని క్రైస్తవుల ప్రార్థనలు


ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ ఐపీసీ కరుణకుమార్

మచిలీపట్నం టౌన్: పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన వారి కుటుంబాల్లో సమాధానం నింపాలని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని కాపాడాలని మచిలీపట్నంలో టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, పాస్టర్ ఐపీసీ కరుణకుమార్ ఆధ్వర్యంలో వేలాది క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, సరిహద్దుల్లోని సైన్యం క్షేమాన్ని కాంక్షిస్తూ ప్రార్థించారు.

శ్మశానవాటిక రహదారి అభివృద్ధి

అవనిగడ్డ రూరల్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో మోదుమూడిలో శ్మశాన వాటిక రహదారుల అభివృద్ధి చేశారని గ్రామస్థులు తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మంజూరైన నిధుల నుంచి మోదుమూడిలో శ్మశానవాటిక రోడ్డు అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు కేటాయించారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.9 లక్షలతో ఒక సీసీ రోడ్డు, రూ.4 లక్షలతో ఒక సీసీ రోడ్డు నిర్మించారు. శనివారం ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు. బచ్చు బేబీసరోజిని, జనసేన గ్రామ అధ్యక్షుడు బచ్చు వెం కటనారాయణ, డీసీ వైస్‌చైర్మన్ బచ్చు రఘునాథ్‌ప్రసాద్, పంచాయతీ ఈవో రమాదేవి, టీడీపీ గ్రామ అధ్యక్షుడు బచ్చు నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారం

ఘంటసాల, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మల్లాయిచిట్టూరు జడ్పీ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. ప్రథమ స్థానం సాధించిన సీహెచ్ సిరిసాయిప్రియ (556), రెండో స్థానం సాధించిన కె.శశికళ(507), మూడో స్థానం సాధించిన సీహెచ్ శ్రుతి(506)ని సర్పంచ్ ఆవుల రేవతి, యండకుదురు ఎంపీటీసీ సభ్యుడు సిద్ధినేని కుమార్‌రాజా, ఎస్ఎంసీ చైర్మన్ కుంపటి రుక్మిణి, నీటి సంఘం అధ్యక్షుడు ఆవుల ధర్మ వెంకట నరసయ్య, హెచ్ఎం మోహనరావు తదితరులు సత్కరించారు.

ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోండి

మచిలీపట్నం టౌన్/పెడన/చల్లపల్లి/మోపిదేవి/కోడూరు/గూడూరు/ఘంటసాల, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమంలో భాగంగా నివేశనా స్థలం లేని వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో స్వాతి, పెడన తహసీల్దార్ కె.అనిల్‌కుమార్, చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి, మోపిదేవి తహసీల్దార్ ఎం.శ్రీవిద్య, కోడూరు తహసీల్దార్ శ్రీనునాయక్, గూడూరు తహసీల్దార్ డి.రాజ్యలక్ష్మి, ఘంటసాల తహసీల్దార్ బి.విజయప్రసాద్ వేర్వేరు ప్రకటనల్లో సూచించారు. అర్హత కలిగిన వారికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున స్థలం మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వారు తెలిపారు.

సెలవు రోజుల్లోనూ పన్నులు కట్టించుకుంటాం

మచిలీపట్నం టౌన్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్లలో సెలవుదినాల్లోనూ ఆస్తి, ఖాళీ స్థలాలు, కుళాయి పన్నులు కట్టించుకుంటామని కమిషనర్ బాపిరాజు తెలిపారు. ప్రభుత్వ సెలవుదినాలు, ఆదివారాల్లోనూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కౌంటర్లు పనిచేస్తాయన్నారు.

శ్యామ్‌కిషోర్ నాయుడుకు పరామర్శ

అవనిగడ్డ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో వితరణశీలిగా పేరొందిన తోట శ్యామ్‌కిషోర్ నాయుడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో శనివారం పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శించారు. టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే రాఘవ పరామర్శించారు.